

sunday special

# వావ్

## సీతామహాలక్ష్మి పచ్చళ్లు

అభి'రుచి'ని ఉపాధి మార్గంగా మార్చుకున్న గోగినేని సీతామహాలక్ష్మి పచ్చళ్ల తయారీలో రాణిస్తోంది. మాంసం పచ్చళ్ల తయారీలో ఆమె ఎంతో ప్రఖ్యాతి సాధించారు.ఆమె అభిమానులు దేశ, విదేశాల్లో ఉండటం విశేషం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం ఆమె వంటకాలకు ఫిదా అయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ అధికారంలో ఉన్న తొమ్మిదేళ్ల పాటు వివిధ జిల్లాలో ఏర్పాటు చేసిన డ్వాక్రా బజార్లలో సీతామహాలక్ష్మి స్టాల్ తప్పనిసరిగా ఉండేది. ఈ క్రమంలోనే 2003-04లో సీతామహాలక్ష్మీ నాటి సీఎం చంద్రబాబు నాయుడు చేతులమీదుగా పచ్చళ్ల తయారీలో అవార్డు అందుకున్నారు. ప్రస్తుతం డ్వాక్రా బజార్లు మరుగునపడటం తో తనకున్న పాత పరిచయాలతో ఇంటి వద్ద నుంచే దేశ, విదేశాలకు పచ్చళ్లను ఎగుమతి చేస్తూ ఉపాధి పొందుతున్నారామె.

- బయ్యారం

కలెక్టర్ కాంప్లెక్స్, ఎస్పీ భవనాల నిర్మాణాలకు మార్గం సుగమమవుతోంది. స్థల సేకరణలో అసైన్డ్ భూ రైతుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవుతున్న నేపథ్యంలో పట్టాలు కలిగి ఉన్న వారికి ప్రభుత్వం రూ.3కోట్లు చెల్లించేందుకు ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇదే విషయం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ ఉన్నతాధికారుల సమావేశంలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఎస్పీ ఆఫీస్‌గా ఉపయోగిస్తున్న ఐటీఐ కాలేజీలోనే దాన్ని యథాతథంగా కొనసాగిస్తూనే ప్రస్తుతం పోలీసులు తమ అవసరాలకు వాడుకుంటున్న ఆరు ఎకరాల ప్రభుత్వ భూమికి తోడు మరో 10 ఎకరాల భూమిని అక్కడే సమకూర్చేందుకు సన్నాహాలు చేపట్టారు. కలెక్టర్ కాంప్లెక్ నిర్మాణం తలపెట్టిన మహబూబాబాద్ శివారు సాలార్‌తండ సమీపంలోని అసైన్డ్ భూవివాదాన్ని పరిష్కరించి స్థలాన్ని ఎంపిక చేయడం కోసం వాస్తు నిపుణులు, ఆర్కిటెక్, జియాలజిస్టులతో కూడిన కమిటీని పంపడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

- ఆంధ్రజ్యోతి,మహబూబాబాద్




కలెక్టరేట్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలం బోర్డును కూల్చేసిన అసైన్డ్ పట్టాదారులు (ఫైల్)

## కలెక్టర్ కాంప్లెక్స్, ఎస్పీ భవనాలకు..

# లైన్ క్లియర్

కలెక్టర్ కాంప్లెక్స్ కోసం సాలార్‌తండ ప్రాంతంలో ఎంపిక చేసిన అసైన్డ్ భూమిలో అధికారులు కూల్చేసిన గది, సాగవుతున్న పత్తి



- భూసేకరణకు ప్రభుత్వం నుంచి రూ.3 కోట్లు
- తేగనున్న అసైన్డ్ భూ వివాదం..?
- పట్టాలున్న రైతులకు పరిహారం
- త్వరలో మానుకోటకు స్థల ఎంపిక కమిటీ
- సెప్టెంబర్‌లో నిర్మాణాలు ప్రారంభం..?

6

సెంటర్ స్ప్రెడ్‌లో..

ఇద్దరు గిరిజన

## బాలికల అదృశ్యం



అదృశ్యమైన దారావత్ అనిత, భూక్య రేణుక

- తీజ్ పందిరి వద్ద నిద్రిస్తామని బయటకు వెళ్లిన బాలికలు
- మూడు రోజులుగా ఆచూకీ లేదు..
- ఆందోళనతో కురవి పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రుల ఫిర్యాదు

8

కేసముద్రంలో 18 నుంచి

## 'ఈ-నామ్' అమలు

- లైసెన్స్ విధానంలో సమూల మార్పులు
- మార్కెట్ కార్యదర్శి అంజిత్‌రావు

8


ఎస్సారెస్పీ కాల్వల పునరుద్ధరణకు

## రూ.58 కోట్లు

ఈ నెల 8న జీవో విడుదల చేసిన ప్రభుత్వం : ఎమ్మెల్యే రెడ్యానాయక్



7




# WANTED



★ వాచ్‌మెన్, PET మరియు మామిడి తోటలో పనిచేయుటకు (భార్య, భర్త) కావలెను. రంగశాయిపేట, వరంగల్. సంప్ర : 8985786832, 8985786831, 9059928324

AJW-5939

★ WGL లో ప్రముఖ ఆసుపత్రి ఫార్మసీలో కంప్యూటర్ ఆపరేటర్స్ & హెల్పర్స్‌గా పనిచేయుటకు అనుభవంగల అభ్యర్థులు కావలెను. సంప్ర: 9491326286, 9000363463

AJW-226

★ ప్రముఖ రెసిడెన్సియల్ విద్యసంస్థలో వంటచేయుటకు ఆడవంట మనిషి కావలెను. హాస్టల్‌లో ఉండేవారికి ప్రాధాన్యత. IV & V Class to Teach EVS & Maths Female వార్డెన్స్ కావలెను. Cell: 9963203554, 9542692397

AJW-395691

★ హన్మకొండ స్వచ్ఛంద సంస్థ స్కూల్ కొరకు బ్యాడ్జి ఉండి 40 సం॥ పై వయస్సు కలిగి ఉన్నవారు మరియు 24గం॥ స్వచ్ఛంద సంస్థలో ఉండెవారు డ్రైవర్ కావలెను. సంప్ర: 9849038142

AJW-5937

★ వరంగల్‌లో గల మా ఆఫీస్ యందు M.S. Office, XML, HTML Typing పరిజ్ఞానం కలిగిన అభ్యర్థులు కావలెను. Note we are Providing our Office Work at Home. Cont: 8686685428, 9059526045

AJW-395807

★ 9th (E/M) విద్యార్థులను సా॥6:30 నుండి 8:30 వరకు Maths ప్రాక్టీస్ చేయించుటకు అనుభవజ్ఞులైన ట్యూటర్స్ కావలెను. శరత్ ట్యూటోరియల్స్ గోపాలస్వామి గుడి దగ్గర, వరంగల్, సెల్: 9949202402

AJW-204

★ వంట మనుషుటు (4) మాస్టర్లు, కుకింగ్, కటింగ్ బోళ్ళుకడిగే వారు, ఇతర వర్కర్లు,లేడి వార్డెన్లు, ట్యూటర్లు, ఇంచ్చార్జీ, ఏజెంట్లు, PRO, ఆఫీస్ బాయ్స్, ఎలక్ట్రిషియన్, ప్లంబర్స్ జీతం, వసతి, HNK. సంప్ర: 8309172651, 9705024444

AJW-3803

★ హన్మకొండలో పనిచేయుటకు సివిల్ వర్క్‌లో అనుభవం కలిగిన గుమస్తా కావలెను. కార్ డ్రైవింగ్ వచ్చినవారికి ప్రాదాన్యత. సంప్ర: 9390111999

AJW-395899

★ చిట్‌పండ్స్‌లో అనుభవము కలిగిన Collection Boys మరియు Car Driver Come Collection Driving లో Experience కలిగి ఉండాలి. నవ్యసద్గురు చిట్‌ఫండ్స్ రాంనగర్,హన్మకొండ. సంప్ర: 9949292865, 0870-2540440

AJW-395697

★ Wanted Computer incharge Librarian and Lab Incharge, Primary Hindi, Cont: 996385024, 9299559770

AJW-22819

★ వరంగల్ రైల్వేగేటు బీట్ బజార్ గాయత్రి కిరాణం & జనరల్ మర్చంట్ షాపులో అకౌంట్స్ వచ్చిన కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్ర: 9395155791

AJW-395840

★ JSR గ్రూప్ సన్‌సిటి యాదగిరి గుట్ట వరంగల్ హైవేలో రియల్ ఎస్టేట్, మార్కెటింగ్‌కు టీమ్ లీడర్స్, ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. వయస్సు-25 పైన జీతం + కమీషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సంప్ర: 9704243073

AJW-395844

# WANTED

★ కాకతియ హాస్పటల్ హైద్రాబాద్ గచ్చిబౌలి నందు పని చేయుటకు ANMS, GNMS ల్యాబ్ టెక్నిషియన్స్, రిసెప్షనిస్ట్, D పార్మ్ ప్రేషర్స్ సంప్రదించగలరు. సెల్: 9866231944, 9989584342

AJW-395897

★ Wanted Personal Secretary / MBA HR with Computer Knowledge for Doctor. Cont : 9347483888

AJW- 5939

★ Wanted Telecaller, Pro, Receptionist, Typist, Staff Nurse, ANM for Two Hospitals. Contact : 9347483888, 7729066702

AJW- 5939

★ Wanted Trained & Experienced P.E.T & Telugu Teacher for I to VII Classes Intrested Candidates Can Contact: 9440150436

AJW- 10902

# TO-LET




## TOLET

★ 2BHK Flat Available for Rent with Facilities of Carparking, Playground (Each Floor Having 2 Portions, Total 6 Flats) at Kakatiya Colony, Hanamkonda (Opp: Reliance Super Market) Cont: 9849352593, 9490852801

AJW-240

## TOLET

★ హన్మకొండ జులైవాడ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఎదురుగా 1700 Sft బిల్డింగ్ 1st & 2nd Floor కిరాయికి ఇవ్వబడును. సంప్ర: 9440325787

AJW-395862

## TOLET

★ WGL దేశాయిపేట్‌రోడ్ మేన్‌రోడ్డు (పాత SBI బ్యాంక్ గలది) 550 గ॥లలో ప్లింత్ ఏరియా 1650 SQ.Ft గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్ కిరాయికి ఇవ్వబడును. సంప్ర: 09632005724

AJW-2262

## RENT / LEASE

★ HNK. కొత్తూరుజెండా-కుమార్‌పల్లి రోడ్డులో 4 అంతస్థుల New బిల్డింగ్ (Each ఫ్లోర్ 1850 Sq.Ft) గలది లాంగ్‌టర్న్ లీజుకు/అద్దెకు నర్సింగ్‌హోమ్‌లు / బ్యాంక్‌లకు / మెడికల్ షాపులకు / స్కూల్స్‌కు / ట్యూటోరియల్స్‌కు / ప్రభుత్వం & ప్రైవేట్ ఆఫీసులకు లీజుకు/అద్దెకివ్వబడును. సంప్ర: 9032473508. renthnk@gmail.com

AJW-2256

## షట్టరు కిరాయికి ఇవ్వబడును

★ డాక్టర్లకు, మెడికల్ షాపులకు, ల్యాబ్‌లకు కిరాయికి ఇవ్వబడును. విజయ టాకీస్ రోడ్, జోయాలుక్కాస్ ప్రక్కన, కారు పార్కింగ్ సౌకర్యం కలదు. సంప్ర: 9849762965

AJW-22818

## TOLET

★ # 1-7-1589 శ్రీనివాస నగర్ హనుమాన్ టెంపుల్ ఎదురుగా డబుల్ బెడ్ రూమ్, కిచెన్, హాల్ 24గం॥లు నీటి వసతి 3rd Floor Rs: 5500/- కిరాయికి ఇవ్వబడును. సంప్ర: 9395561655, 9490157175

AJW-395699

# HOUSE/PLOT/ LAND FOR SALE




★ వరంగల్ రంగాశాయిపేట్‌లో 12 ఇండిపెండెంట్ బిల్డింగ్స్ గల సైటులో 200 గజాల East Facing 3 BHK గల బిల్డింగ్స్ అమ్మబడును. 100% వాస్తు మార్బుల్ ఫ్లోరింగ్, పాల్స్ సిలింగ్స్, టేకు డోర్స్ & విండోస్ లోన్ సౌకర్యం కలదు. సంప్ర : 9849018863, 9959488990

AJW-395815

★ 50 లక్షలకే ఉప్పల్ దగ్గర H.M.D.A అప్రూవుడ్‌తో Delux IN.D.P బీబీనగర్‌లో I.N.D.P House's 16 లక్షలకే ఫుల్ ఫర్నిచర్ కలవు. సంప్ర: 9010230303

AJW-395829

★ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అభివృద్ధి చేసిన కుడా ఆమోదించిన లే అవుట్ ప్లాట్ల కై సం.ప్ర : 9032111600

AJW-386969

★ వరంగల్ భట్టుపల్లిలో వైష్ణవి ఎన్ క్లేవ్ మరియు ఆవాస ఎన్ క్లేవ్‌లో కూడా లే అవుట్ ప్లాట్లు అమ్మబడును. సంప్ర : 7660008666, 8897157403

AJW- 22796

★ WGL 1st బ్యాంకు కాలని వాసవి కాలనీలో 215 గ॥ గల 2BHK, పూజాగది, ఆఫీస్ రూం. కార్ పార్కింగ్ గల గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1st ఫ్లోర్ 2BHK, 1BHK (రెండు) గల బిల్డింగ్ అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్. ధర కోటి డెబ్బై లక్షలు రూ॥. సంప్ర: 9603285627

AJW- 395821

★ ఏనుమాముల రెడ్డిపాలెం రోడ్, ఇన్‌ఫాంట్ జీసెస్ స్కూలు వెనుక భాగంలో 240 Sqr యార్డ్స్, తూర్పు ఫేస్ కలిగిన స్థలం అమ్మబడును. సంప్ర : 9440604458, 9652676081

AJW-378290

★ ప్రకాశ్‌రెడ్డి పేటలో 250 చ॥గజాల 4 ప్లాట్లు 29 1/2 X 76 Sft 30 Ft రోడ్ గల ప్లాట్లు మరియు 311 చ॥గ॥ ప్లాటు 40 X 70, 20 Ft రోడ్ గల ప్లాటు అమ్మబడును. సంప్ర : 7396864705, 9849630690

AJW-395892

★ హన్మకొండ, రామ్‌నగర్‌లోని లహరి రుద్రమ అపార్ట్‌మెంట్ నందు Flat No: 201, 2BHK Flat అన్ని వసతులతో అమ్మకానికి కలదు. Ph: 9502494745, 9949651464, Watsapp: +614033456931

AJW-395680

★ Wgl, CKM కాలేజి నుండి కేవలము 2km దూరంలో పైడిపెల్లిలో ఐదు (5) ఎకరముల భూమి పెన్సింగ్‌తో సహా అమ్మబడును. కాలేజిలకు, గోదాంలకు, స్కూల్స్ మరియు కోల్డ్‌స్టోరేజిలకు వెంచర్స్‌కు అనుకూలం. సంప్రదించండి : 7893512697, 0870-2500499

AJW-395843

## FOR SALE

★ వరంగల్ సిటి సెంట్రల్ షాపింగ్‌మాల్‌లోని షట్టర్ నెం. 21 E/F 230 Sft గలది అమ్మకానికి కలదు. గార్డియన్ హాస్పిటల్ ప్రక్కన ములుగురోడ్. సంప్ర : 9030240970

AJW-395873

★ HNK, KLN Reddy Colony లో మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్న KIDS & TOYS Shop పర్నీచర్‌తో సహా KIDS & TOYS షాపు అమ్మబడును. సంప్ర : 8686083830, 9246344886

AJW-395679

★ హాస్టల్ ఫర్నీచర్ బల్లలు, పరుపులు అమ్మబడును. అక్షయరెడ్డి హాస్టల్, బాలసముద్రం, హన్మకొండ. సంప్ర: 9959906709

AJW-10806

# HOUSE/PLOT/ LAND FOR SALE

★ Shivanagar రైల్వే స్టేషన్ దగ్గర 40 X 60 ఫ్లాట్ ఉత్తరం పేస్ అమ్మబడును. సంప్రదించండి : 9849147469, 7075329428

AJW-395835

★ వరంగల్ గిర్మాజిపేట్‌లో 186 చ॥గ సెమి కమర్షియల్ Ground + 2 Floor Each Floor 1000 Sft (112 గజాలు కన్‌స్ట్రక్షన్ ఏరియా + 76 గజాల పార్కింగ్ ఏరియా. In Prime Location రైల్వేస్టేషన్, చౌరస్తా & హాస్పటల్స్. Cell: 9866097209 నో బ్రోకర్స్

AJW-395831

★ సమత వెంచర్స్ భీమారంలో 200 ఫీట్ల NH2 రింగ్ రోడ్‌లో 1000 గజముల ప్లాటు రోడ్ ఫేసింగ్ గలది అమ్మబడును. పక్కా రిజిస్ట్రేషన్ కలదు. సంప్ర: 9399913107, 8686904586

AJW-5939

★ సమత వెంచర్స్ వరంగల్ లక్ష్మీ టౌన్‌షిప్ దేశాయిపేట నుండి పైడిపల్లి మెయిన్‌రోడ్‌కు 1000, 1000 గజాల ప్లాట్లు అమ్మబడును. సంప్ర: 9399913107, 8686904586

AJW-5939

★ WGl శ్రీదుర్గేశ్వరస్వామి గుడిదగ్గర 1st Floor 1BHK, 2BHK,3BHK లు మరియు 2nd Floor 2BHK గ్రౌండ్‌ఫ్లోర్ 3 షట్టర్స్ అమ్మబడును. లిఫ్ట్ సౌకర్యం కలదు. సంప్ర: 9396533159

AJW-395689

★ ఖాజీపేట్ ప్రశాంత్‌నగర్‌లో (NIT) దగ్గర 170 గజాల స్థలము అమ్మకమునకు కలదు. LRS కూడ కలదు. సంప్ర: 9701829956, 9346359694

AJW-395698

★ ములుగు ఘణపూర్ మండల కేంద్రంలో సినిమా థియోటర్ దగ్గర ఎకరంన్నర వ్యవసాయభూమి అమ్మబడును. బోర్ సౌకర్యం కలదు. క్లీయర్ టైటిల్. సంప్ర: 9492981983

AJW-395900

# AUTOMOTIVES



## స్మూటి డ్రైవింగ్ స్కూల్

★ శ్రీమాత స్మూటి డ్రైవింగ్ స్కూల్ స్త్రీలకు స్త్రీచేత డ్రైవింగ్ నేర్పించబడును. వారం రోజులలో నేర్పించబడును. గోపాలస్వామి గుడి దగ్గర, వరంగల్. సంప్ర : 9550875281, 7207358568

AJW-385822

## కార్తికేయ కార్స్

★ I 20 Sport's 12, Magna 13, Swift VOI 11,12,Dizer 09, Alto 04, Zen"D"03, I, DLS, 06 Maruthi 800, 01,08, Tavera Ownplate: 07,12, Taxi Plate 13, Opp: Green Wood School Cont: 9849371226, 9000107227

AJW-395841



# EDUCATION / JOBS




## కేవలము 3 నెలల్లోనే డిగ్రీ

★ కేవలము 3 నెల్లో B.A, B.Com, B.Sc, డిప్లొమా B.Tech, M.Tech పూర్తి చేసుకోవచ్చు. UGC (Approved) Cont: శ్రీ వైష్ణవి ఎడ్యుకేషనల్ అకాడమి, మయూరిమాల్, నయీమ్‌నగర్ HNK. Cell: 9866157999, 0870-2557999

AJW-10886

## కేవలము 2 1/2 నెలల్లోనే ఇంటర్/డిగ్రీ

★ కేవలము 21/2 నెలల్లోనే ఇంటర్ / డిగ్రీ, బి.టెక్, ఎమ్.టెక్, MBA, M.Phil, Phd పూర్తి Eligible for Govt & Private Jobs C/o DSR కాలేజీ HNK. Cell: 9346634381

AJW-10903

## MBBS / BDS సీట్ల కొరకు సంప్రదించగలరు

★ MBBS / BDS సీట్ల కొరకు సంప్రదించగలరు. Note: Neet Qualified Mobile No: 9000256006

AJW-10907

## స్పోకెన్ ఇంగ్లీషు నేర్పబడును

★ 8 సం॥ల నుండి 80 సం॥ స్త్రీ / పు లకు తెలుగు మీడియం చదివిన వారికి స్పోకెన్ ఇంగ్లీషు శిక్షణ ఇవ్వబడును. హాస్టల్ కలదు. హంసలేఖ ఆర్ట్స్ క్రియేషన్స్, సుబేదారి, హన్మకొండ. సంప్ర : 7981604859

AJW-10879

## FREEDOM OFFER

★ Freedom Offer : ఉచిత కంప్యూటర్ శిక్షణ, ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్, ఎటువంటి ఫీజు లేదు. 200 స్టూడెంట్స్‌కి మాత్రమే. Softech Computers, HNK విద్యార్థి కంప్యూటర్స్. WGL 9290363636

AJW-10893

# FINANCE




## లోన్స్

★ Govt & Pvt బ్యాంక్‌లో పర్సనల్, మార్టిగేజ్, బిజినెస్ & హోమ్‌లోన్స్ చేయబడును. సీవిల్స్ ప్రాబ్లమ్ ఉన్న చేయబడును. సంప్ర: 7207182367, 7989382686

AJW-395695

## శంకర్ ఫైనాన్స్

★ I.T రిటర్న్‌లు అవసరం లేదు. పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్లు, మార్టిగేజ్, హోం లోన్స్ ఇప్పించబడును. I.T లు Pancard చేయించబడును. సంప్ర: 9676989412, 7386124074

AJW-395845



# ఆరోగ్య జ్యోతి



## SEXOLOGIST

★ అన్ని రకాల సెక్స్ సమస్యలు మరియు చర్మ వ్యాధులకు సంప్ర॥ డా॥ ఎల్. కృపాదానం, MD, DVL, DA, FCSEPI, FACS (USA), S.R. కాలేజ్ ప్రక్కన, కాకాజీ కాలనీ, హన్మకొండ. సెల్ : 9394337099

AJW-5935

## ఎలర్జీ వ్యాధులు బాధిస్తున్నాయా !

★ నిరంతరం ముక్కుకారడం, తలనొప్పి, తుమ్ములు రావడం, సరిగా శ్వాస ఆడక పోవడం, తల బరువుగా అనిపిస్తుంటే సంప్ర : డా॥ పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, ఏషియాన్ శ్రీదేవిమాల్ దగ్గర, HNK. Cont : 9440229646

AJW-395855

## శ్రీరాజరాజేశ్వర హోమియో క్లీనిక్

★ ఎంతటి అసాధ్య వ్యాదులకైనను హోమిమో చికిత్సకై సంప్ర: 28 సం॥ల Exp.Dr సిహెచ్. జితేందర్ BHMS శ్రీరాజరాజేశ్వర హోమియో క్లినిక్, Opp: న్యూ బస్టాండ్ హన్మకొండ, సెల్: 9849117394

AJW-395668

## ఉచిత హోమియో కన్సల్టేషన్స్

★ సోమవారము, శనివారము మాత్రమే కీళ్ళ నొప్పులు, థైరాయిడ్, బి.పి, షుగర్, స్త్రీల సమస్యలు దీర్ఘ కాలిక సమస్యలకు సంప్రదించండి డా॥ S. సునీత, HNK మరియు WGL. Cont : 9502560802, 9908431655

AJW-3598

## SEX SPECIALIST

★ ఆపరేషన్ లేకుండా వరిబీజం, అర్షమొలలు, అంగస్థంభన, శీఘ్రస్కలనం, అన్ని రకాల సెక్స్ వ్యాధలకు చికిత్స చేయబడును. అమియా క్లినిక్ డా॥ ఎకె. సర్కార్ B.A.M.S, Opp : వివేకానంద జూ॥ కాలేజి కాశిబుగ్గ, వరంగల్. సెల్ : 9032546528

AJW-3591

## సెక్స్ & డయాబెటిక్ క్లినిక్

★ 35 సం॥రాల Exp. ప్రఖ్యాత హోమియో వైద్య నిపుణులు Dr. P.V. Goud, D.H.M.S. (OSM) I.C.R. (బొంబాయి) సెక్స్ బలహీనత, అంగము చిన్నదవుట మొ॥లగు అన్ని దీర్ఘ వ్యాధులకు శాశ్వత చికిత్సకై సంప్ర॥ అలంకార్ జంక్షన్, హన్మకొండ. సెల్ : 9347971500

నోట్ : Sex & Diabetic Clinic in India గూగుల్‌నెట్ చూడండి)

AJW-395853

# తలంబ్రాలు



## జ్యోతి మ్యారేజ్ బ్యూరో

★ రెడ్డి, కాపు, పద్మశాలి, పెఱుక, SC, హిందూ, క్రిస్టియన్ & అన్ని కులాల మొదటి మరియు రెండవ సంబంధములు వెంటనే చూడబడును. అడ్రస్ : కాజీపేట, email : vijayamarriage@gmail.com. Cont : 9704899451, 8523883182

AJW-395681

## శాఖ పట్టింపు లేదు

★ వయస్సు 45' సంవత్సరాల వరుడికి వధువు కావలెను. నో బ్రోకర్. కాంటాక్ట్ సంప్రదించవలసిన నెంబర్ : 9963380246

AJD: 392694

# గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు



కట్టుకాల్వ తండాలో బెల్లం పాకనం ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

**కేసముద్రం :** స్టేషన్, విలేజి కేసముద్రం, ధన్నసరి జీపీల పరిధిలోని గిర్నితండా, ఎన్టీఆర్‌నగర్, కట్టుకాల్వతండా, బడితండా, సబ్‌స్టేషన్ తండాల్లో శనివారం గూడూరు ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో గుడుంబాస్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో 250 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, రెండు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎస్సై భిక్షపతి తెలిపారు. కట్టుకాల్వతండాకు చెందిన బానోత్ సీతపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో జిల్లా స్క్వాడ్ సీఐ బి.కృష్ణ, ఎస్సై ఆర్.ప్రసన్నకుమార్, ఏఎస్సై వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## కురవిలో..

**కురవి :** మండలంలోని కాంపెల్లి శివారు సక్రాంనాయక్ తండాలో శనివారం ఎక్సైజ్, సివిల్ పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో 10లీటర్లగుడుంబా, 500లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై రాయబారపురవి, సీరోలు ఎస్సై రమేష్ తెలిపారు. తేజావత్ మంచ్యా, బానోత్ గండు, బానోత్ బాబు, బానోత్ మంగీ, తేజావత్ లాలుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## డోర్నకల్‌లో..

**మహబూబాబాద్ క్రైం :** డోర్నకల్ మండలంలోని తండాల్లో గుడుంబా స్థావరాలపై శనివారం దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ రమేష్‌చందర్ తెలిపారు. దాన్యతండా, చింతల్‌తండా, లకావత్‌తండా శివారులోని వ్యవసాయ భూముల్లో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి 100లీటర్ల బెల్లంపానకాన్ని ధ్వంసం చేశామన్నారు. దాడుల్లో ఎస్సై రేష్మ, ఖమ్మం అసిస్టెంట్ కమిషనర్ ఆఫీస్ ఎస్సైలు లక్ష్మీ, నారాయణ, ప్రకాశం, మహేందర్, రమేష్, రాంమ్మూర్తి, రవికుమార్, బావుసింగ్ పాల్గొన్నారు.

# రూ.19 వేల అంబర్, గుట్కాలు స్వాధీనం

**మహబూబాబాద్ క్రైం :** పట్టణంలోని కిరాణాషాపుల్లో తనిఖీలు నిర్వహించి అంబర్, గుట్కాలను స్వాధీనం చేసుకున్నట్లు టౌన్ సీఐ జబ్బార్ తెలిపారు. ఈ తనిఖీల్లో నలుగురుకిరాణాషాపుల నిర్వాహకుల నుంచి రూ.19,330 విలువగల అంబర్, గుట్కాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.ఎస్సై కమలాకర్ పాల్గొన్నారు.

## డోర్నకల్‌లో..

**డోర్నకల్ :** నిషేధిత అంబర్, గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు డోర్నకల్ సీఐ రాజయ్య శనివారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండలంలోని చిలుకోడు గ్రామానికి చెందిన దేశిని అప్పయ్య, గొల్లచర్లకు చెందిన జంగాలరాజు గుట్కాప్యాకెట్లు విక్రయిస్తుండగా వారి వద్ద నుంచి 49అంబర్ ప్యాకెట్లు, 23ఖలేజా ప్యాకెట్లును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## నెల్లికుదురులో మద్యం ..

**నెల్లికుదురు:** ద్విచక్రవాహనంపై అక్రమంగా తరలిస్తున్న రూ. పదివేలు విలువ చేసే మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోదరి రాజ్‌కుమార్ శనివారం తెలిపారు. కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన సామల శ్రీనివాస్, దాసరిప్రవీణ్‌కుమార్‌పై కేసునమోదు చేసినట్లు తెలిపారు.

## గుట్కా అంబర్ ప్యాకెట్లు స్వాధీనం

మండల కేంద్రానికి చెందిన రాధాక్రిష్ణ కిరాణంలో 25 అంబర్‌ప్యాకెట్లు 80 గుట్కా ప్యాకెట్లు, చిన్నముప్పారం గ్రామానికి చెందిన ఒగిలిశెట్టి కిషోర్ కిరాణంలో 52 అంబర్‌ప్యాకెట్లు స్వాధనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీ

**చిన్నగూడూరు:** ప్రజావ్యతిరేక విధానాలతో ఒంటెత్తు పాలన సాగిస్తున్న టీఆర్ఎస్‌కు బీజేపీని ప్రత్యామ్నాయమని ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్‌గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు పార్టీని బూత్‌లెవల్‌లో బలోపేతం చేయాలన్నారు. సమావేశంతో లక్ష్మణ్ పాల్గొన్నారు.

# పీఏసీఎస్ రుణం కోసం తహసీల్దార్ సంతకం ఫోర్జరి

**బయ్యారం :** పీఏసీఎస్ రుణం కోసం తహసీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన ఘటనపై శనివారం కేసు నమోదు చేసినట్లు బయ్యారం ఎస్సై అశోక్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. బయ్యారానికి చెందిన సారిక శ్రీనివాస్, కంబాలపల్లి పంచాయతీ బీమ్లాతండాకు చెందిన భూక్య నీల రుణం కోసం భూధ్రువీకరణ పత్రాలు జతపరిచి బయ్యారం పీఏసీఎస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. పత్రాలను సిబ్బంది పరిశీలన కోసం తహసీల్దార్ కార్యాలయానికి పంపించారు. ఈక్రమంలో వాటిని పరిశీలిస్తున్న ఇన్‌చార్జి తహసీల్దార్ రామక్రిష్ణప్రసాద్‌కు సంతకంపై అనుమానం వచ్చి తనది కాదని నిర్ధారించుకున్నాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఫోర్జరీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**మహబూబాబాద్ రూరల్:** అప్పుల బాధతో మనస్థాపానికి గురై రైతు బానోత్ రంగా (42) శనివారం పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మహబూబాబాద్ మండలం సింగారం గ్రామ శివారు బిచ్చాతండాకు చెందిన రంగా తనకున్న రెండు ఎకరాల భూమిలో వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. పండించిన పంటకు గిట్టు బాటు ధర రాకపోవడంతో సుమారు రూ.6 లక్షలు అప్పులయ్యాయి. ఎకరం పొలాన్ని అమ్మేసి కొంత అప్పుతీర్చాడు. మిగిలిన అప్పులు ఎలా తీర్చాలని మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందుతాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన స్థానికులు జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు.



మృతి చెందిన బానోత్ రంగా

మృతుడికి భార్య సాలమ్మ, కుమారుడు ఉన్నాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మానుకోట రూరల్ ఎస్సై జితేందర్ తెలిపారు.

# నాటిన మొక్కలను సంరక్షించుకోవాలి

**తొర్రూరు(పెద్దవంగర):** హరితహారంలో భాగంగా గ్రామాల్లో నాటిన మొక్కలను ప్రజలు సంరక్షించుకోవాలని పెద్దవంగర ఎస్సై ఎల్.పవన్‌కుమార్ కోరారు. శనివారం హరితహారంలో భాగంగా మండలంలోని చిట్యాల గ్రామంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకంతోనే మానవాళికి మనుగడ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు జమునగోపాల్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మసీద్‌లో మొక్కలు నాటిన ఎస్సై

**నర్సింహులపేట:** హరితహారంలో భాగంగా మండల కేంద్రంలోని మసీద్‌లో ఎస్సై సీహెచ్. నగేష్ శనివారం మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై శ్రీనివాస్, హెడ్‌పీసీ రవీందర్‌కుమార్, రాజు, మైనారిటీ సెల్ జిల్లా నాయకులు ఎమ్డీ ఖాజా మియా, మల్సూరలి, మధార్, పాషా, సర్వర్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడిగా భిక్షపతి

**గూడూరు :** కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడిగా గూడూరుకు చెందిన కం దకట్ల భిక్షపతిని నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు సీహెచ్. వెంకటేశ్వర్లు శనివారం ప్రకటించారు. కాగా తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించడంపై భిక్షపతి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎంపీపీ చెల్పూరి వెంకన్న, మండలా ధ్యక్షుడు కత్తి స్వామిలకు కృతజ్ఞతలు తెలిపారు.



# సీసీఈతో విద్యార్థులకు పాఠ్యాంశాలపై నైపుణ్యం

### ట్రస్మా రాష్ట్ర కోశాధికారి భూపాల్‌రావు




మహబూబాబాద్ హోలీఏంజిల్స్ పాఠశాలలో సీసీఈ శిక్షణలో మాట్లాడుతున్న భూపాల్‌రావు

**మహబూబాబాద్ ఎడ్యుకేషన్ :** విద్యార్థులకు నిరంతర సమగ్ర మూల్యాంకణం (సీసీఈ) ద్వారా పాఠ్యాంశాలపై నైపుణ్యం పెరుగుతుందని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర కోశాధికారి కొమ్మినేని భూపాల్‌రావు అన్నారు. మహబూబాబాద్ హోలీఏంజిల్స్ హైస్కూల్‌లో నియోజకవర్గ స్థాయి ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు శనివారం సీసీఈపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీఈ విధానంతో పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు సామాజిక అంశాలపై కూడా అవగాహన పెంపొందుతుందన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రభుత్వమే శిక్షణ ఇచ్చిందని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు కూడా సొంత ఖర్చులతో యాజమాన్యం శిక్షణ ఇచ్చేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంఈవో వివేకానంద, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ఆరుద్ర పరమాత్మాచారి, యాకాంతంగౌడ్, వి.ఎస్.పాణి, సోమిజార్జి, ఎడ్ల వెంకటరెడ్డి, భూపతి మల్లయ్య, ఖలీద్ పాషా, ఆదినారాయణ, చంద్రదేవ్, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బహుజన విప్లవకారుడు సర్వాయి పాపన్న

### గోపా జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు



సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గోపా ప్రతినిధులు

**కేసముద్రం :** బహుజనుల స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం 360 ఏళ్ల క్రితం మొగులులతో పోరాడిన విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని గౌడ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషల్స్ అసోసియేషన్ (గోపా) జిల్లా అధ్యక్షుడు బిక్కి వెంకటేశ్వర్లు కొనియాడారు. అమీనాపురం మహర్షి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గోపా ఆధ్వర్యంలో సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండలాధ్యక్షుడు కూటికంటి మధు అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోల్కొండ కోటను ఆక్రమించుకున్న ధీశాలి సర్వాయి పాపన్నగౌడ్ చరిత్రను గత పాలకులు మరుగున పర్చారని, తెలంగాణ ప్రభుత్వం ఆయన చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని నెలకొల్పాలని కోరారు. రాష్ట్రంలో చెట్టుపై పన్ను కట్టేది ఒక్క గీత కార్మికుడేనని, అలాంటి వారి కోసం రూ.5వేల కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ గ్రామంలో 10 ఎకరాల భూమిని తాటివనాల కోసం కేటాయించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మోడెం రవీందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్‌గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాస్, చీకటి యాలాద్రి, వల్లల రవికుమార్, మేరుగు చంద్రశేఖర్, గందం శ్రీనివాసకుమార్, నలమాస శంకర్, గొర్రె వెంకన్న, గుర్రం మల్లయ్య పాల్గొన్నారు. అంతకుముందు జూనియర్ కళాశాల ఆవరణలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆర్‌ఐ కిషన్‌రావు, వీఆర్వో కొమ్మాలు, కళాశాల డైరెక్టర్లు చందా గోపి, జెన్నాయ్‌కోడె రాజశేఖర్, శ్రీనివాస్, వీరేందర్‌రెడ్డి, పొలెపల్లి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# ఉద్యమాలకు సాంస్కృతిక దీపాలను వెలిగించేది జానపదం

### సాహిత్య పరిశోధకుడు డాక్టర్. జయధీర్ తిరుమల్‌రావు



జనబంధు సామాజిక శబ్దం పాటల సంకలనాన్ని ఆవిష్కరిస్తున్న జయధీర్ తిరుమల్‌రావు

**మహబూబాబాద్ ఎడ్యుకేషన్ :** ఉద్యమాలకు, సాంస్కృతిక దీపాలను వెలిగించేది జానపదకళలు అని జానపద సాహిత్యం, కళలు సాహిత్య పరిశోధకుడు డాక్టర్. జయధీర్ తిరుమల్‌రావు అన్నారు. మహబూబాబాద్ ఎస్సీ విద్యాలయంలో శనివారం జనబంధు సామాజిక సేవా సంఘం ఆవిర్భావ సభ నిర్వహించారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వేముల అయోధ్య రామయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జనబంధు సామాజిక సేవాసంఘం జానపద సాహిత్య అస్థిత్వాన్ని కాపాడేందుకు ఆవిర్భవించిందన్నారు. భావ సారూప్యం కలిగిన సంస్థలు ఐక్యంగా సభలు నిర్వహించాలని తెలిపారు. విడివిడిగా సభలు నిర్వహిస్తే లక్ష్యం నెరవేరదన్నారు. కవులు, కళాకారులతో జనబంధు సామాజిక సేవా సంఘానికి అవినాభావ సంబంధం ఉందన్నారు.

అనంతరం ప్రముఖ కవి, గాయకుడు అయోధ్య రామయ్య రాసిన జనబంధు సామాజిక శబ్దం పాటల సంకలనాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మద్దెర్ల రమేష్, డాక్టర్. చింతా రమేష్, దార్ల రాంచంద్రయ్య, బిక్కి వెంకటేశ్వర్లు, దయానంద్, మైస నాగయ్య, డేగల వెంకట్ నారాయణ, కందుల ప్రేమ్ కుమార్, ఘంటా దామోదర్ రెడ్డి, సతీష్, బ్రహ్మం, కవిత, శ్రీదేవి, వీరేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌కు హరితమిత్ర అవార్డు

**కేసముద్రం :** కేసముద్రం ఫారెస్ట్ బీట్ అధికారి రాంపల్లి విజయ్ కుమార్‌కు హరితమిత్ర అవార్డును రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రకటించినట్లు డీఎఫ్‌వో కిష్టాగౌడ్ తెలిపారు. నర్సరీల అభివృద్ధి, అటవీ భూముల ఆక్రమణను నివారించడం, అటవీసంపద తరలింపును అడ్డుకున్నందుకు జిల్లా నుంచి విజయ్‌కుమార్‌కు ఈ అవార్డు వచ్చినట్లు ఆయన తెలిపారు. హరితమిత్ర బిరుదుతోపాటు రూ.1లక్ష నగదు పురస్కారాన్ని ఆగస్టు 15న జరిగే స్వాతంత్ర్య దినోత్సవంలో ఇస్తామని చెప్పారు.



అటవీభూమిలో మొక్కలు నాటుతున్న బీట్ ఆఫీసర్ విజయ్‌కుమార్

# మాయ మాటలతో మోసం చేస్తున్న సీఎం

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు సీతయ్య




బొద్దుగొండలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతున్న సీతయ్య

**గూడూరు :** అమలుకు సాధ్యం కాని హామీలు ఇస్తూ సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాప సీతయ్య అన్నారు. గూడూరు మండలం బొద్దుగొండ గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన మండల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎంఐఎం పార్టీకి భయపడి సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచనా దినాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని, ఆర్భాటంగా ప్రకటించిన డబుల్ బెడ్‌రూం పథకంతో పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఎంతమందికి అందించారని, లక్ష ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. హైదరాబాద్‌ను ఇస్తాంబుల్, కరీంనగర్‌ను పారిస్, లండన్ చేస్తానని చెప్పిన సీఎం హామీలు ప్రజలను మభ్యపెట్టడానికేనన్నారు. అధికార పార్టీ నాయకుల నిజస్వరూపం బయటపడుతుందనే గ్యాంగ్‌స్టార్ నయీం కేసును నీరు గార్చారని తెలిపారు. రాష్ట్రంలో టీఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీయేనని, కార్యకర్తలు బూత్‌స్థాయి నుంచి పార్టీని పటిష్ఠ పర్చడానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మేరెడ్డి సురేందర్, వల్లెపు వెంకటేశ్వర్లు, ప్రదీప్‌రెడ్డి, సిరికొండ సంపత్, సమ్మెట సుధాకర్, కాల్నాని వేణుమాధవ్‌రెడ్డి, మేరుగు మల్లయ్య, ఉపేందర్‌రెడ్డి, చెవుల క్రాంతికుమార్, గుగులోత్ రాంబాబు పాల్గొన్నారు.

# విద్యా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు

### టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ శ్రీనివాస్

**మహబూబాబాద్ ఎడ్యుకేషన్ :** సమరశీల పోరాటాలతో ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ ఆవారి శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో శనివారం స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్టీఎఫ్ఐ) పతాకాన్ని సీనియర్ సభ్యుడు ఎన్. లింగయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా విద్యారంగంలో అనేక సమస్యలు నెలకొన్నాయన్నారు. పది లక్షల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయకుండా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పటం సరైంది కాదన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించే విధంగా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

జీవో నెంబర్ 223ను రద్దుచేసి ప్రధానోపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు కల్పించాలన్నారు. సమావేశంలో మల్లారెడ్డి, మురళీకృష్ణ, రమేష్ కుమార్, యాకూబ్, వెంకటేశ్వర్లు, లింగ్యానాయక్, కుమార్, శ్రీనివాస్, వెంకన్న, మహేష్, బాలునాయక్, బూర వెంకన్న, శ్యామలరావు, వెంకట్, మైసయ్య, రాజేందర్, లక్ష్మయ్య, రాజయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో ఎస్టీఎఫ్ఐ జెండాను ఆవిష్కరిస్తున్న లింగయ్య

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడిగా భిక్షపతి



**గూడూరు :** కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడిగా గూడూరుకు చెందిన కందకట్ల భిక్షపతిని నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు సీహెచ్. వెంకటేశ్వర్లు శనివారం ప్రకటించారు. కాగా తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించడంపై భిక్షపతి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జిన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎంపీపీ చెల్పూరి వెంకన్న, మండలాధ్యక్షుడు కత్తి స్వామిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# సీసీఈతో విద్యార్థులకు పాఠ్యాంశాలపై నైపుణ్యం

### ట్రస్మా రాష్ట్ర కోశాధికారి భూపాల్‌రావు




మహబూబాబాద్ హోలీఏంజిల్స్ పాఠశాలలో సీసీఈ శిక్షణలో మాట్లాడుతున్న భూపాల్‌రావు

**మహబూబాబాద్ ఎడ్యుకేషన్ :** విద్యార్థులకు నిరంతర సమగ్ర మూల్యాంకణం (సీసీఈ) ద్వారా పాఠ్యాంశాలపై నైపుణ్యం పెరుగుతుందని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర కోశాధికారి కొమ్మినేని భూపాల్‌రావు అన్నారు. మహబూబాబాద్ హోలీఏంజిల్స్ హైస్కూల్‌లో నియోజకవర్గ స్థాయి ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు శనివారం సీసీఈపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీఈ విధానంతో పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు సామాజిక అంశాలపై కూడా అవగాహన పెంపొందుతుందన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రభుత్వమే శిక్షణ ఇచ్చిందని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు కూడా సొంత ఖర్చులతో యాజమాన్యం శిక్షణ ఇచ్చేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంఈవో వివేకానంద, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ఆరుద్ర పరమాత్మాచారి, యాకాంతంగౌడ్, వి.ఎస్.పాణి, సోమిజార్జి, ఎడ్ల వెంకటరెడ్డి, భూపతి మల్లయ్య, ఖలీద్ పాషా, ఆదినారాయణ, చంద్రదేవ్, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బహుజన విప్లవకారుడు సర్వాయి పాపన్న

### గోపా జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు



సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గోపా ప్రతినిధులు

**కేసముద్రం :** బహుజనుల స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం 360 ఏళ్ల క్రితం మొగలులతో పోరాడిన విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని గౌడ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) జిల్లా అధ్యక్షుడు బిక్కి వెంకటేశ్వర్లు కొనియాడారు. అమీనాపురం మహర్షి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గోపా ఆధ్వర్యంలో సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండలాధ్యక్షుడు కూటికంటి మధు అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోల్కొండ కోటను ఆక్రమించుకున్న ధీశాలి సర్వాయి పాపన్నగౌడ్ చరిత్రను గత పాలకులు మరుగున పర్చారని, తెలంగాణ ప్రభుత్వం ఆయన చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని నెలకొల్పాలని కోరారు. రాష్ట్రంలో చెట్టుపై పన్ను కట్టేది ఒక్క గీత కార్మికుడేనని, అలాంటి వారి కోసం రూ.5వేల కోట్లతో కార్పోరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ గ్రామంలో 10 ఎకరాల భూమిని తాటివనాల కోసం కేటాయించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మోడెం రవీందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్‌గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాస్, చీకటి యాలాద్రి, వల్లాల రవికుమార్, మేరుగు చంద్రశేఖర్, గంధం శ్రీనివాసకుమార్, నలమాస శంకర్, గౌరె వెంకన్న, గుర్రం మల్లయ్య పాల్గొన్నారు. అంతకుముందు జూనియర్ కళాశాల ఆవరణలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆర్‌ఐ కిషన్‌రావు, వీఆర్వో కొమ్మాలు, కళాశాల డైరెక్టర్లు చందా గోపి, జెన్నాయ్‌కోడె రాజశేఖర్, శ్రీనివాస్, వీరేందర్‌రెడ్డి, పొలెపల్లి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# ఉద్యమాలకు సాంస్కృతిక దీపాలను వెలిగించేది జానపదం

### సాహిత్య పరిశోధకుడు డాక్టర్. జయధీర్ తిరుమల్‌రావు



జనబంధు సామాజిక శబ్దం పాటల సంకలనాన్ని ఆవిష్కరిస్తున్న జయధీర్ తిరుమల్‌రావు

**మహబూబాబాద్ ఎడ్యుకేషన్ :** ఉద్యమాలకు, సాంస్కృతిక దీపాలను వెలిగించేది జానపదకళలు అని జానపద సాహిత్యం, కళలు సాహిత్య పరిశోధకుడు డాక్టర్. జయధీర్ తిరుమల్‌రావు అన్నారు. మహబూబాబాద్ ఎస్వీ విద్యాలయంలో శనివారం జనబంధు సామాజిక సేవా సంఘం ఆవిర్భావ సభ నిర్వహించారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వేముల అయోధ్య రామయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జనబంధు సామాజిక సేవాసంఘం జానపద సాహిత్య అస్తిత్వాన్ని కాపాడేందుకు ఆవిర్భవించిందన్నారు. భావ సారూప్యం కలిగిన సంస్థలు ఐక్యంగా సభలు నిర్వహించాలని తెలిపారు. విడివిడిగా సభలు నిర్వహిస్తే లక్ష్యం నెరవేరదన్నారు. కవులు, కళాకారులతో జనబంధు సామాజిక సేవా సంఘానికి అవినాభావ సంబంధం ఉందన్నారు.

అనంతరం ప్రముఖ కవి, గాయకుడు అయోధ్య రామయ్య రాసిన జనబంధు సామాజిక శబ్దం పాటల సంకలనాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మద్దెర్ల రమేష్, డాక్టర్. చింతా రమేష్, దార్ల రాంచంద్రయ్య, బిక్కి వెంకటేశ్వర్లు, దయానంద్, మైస నాగయ్య, డేగల వెంకట్ నారాయణ, కందుల ప్రేమ్ కుమార్, ఘంటా దామోదర్ రెడ్డి, సతీష్, బ్రహ్మం, కవిత, శ్రీదేవి, వీరేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌కు హరితమిత్ర అవార్డు



**కేసముద్రం :** కేసముద్రం ఫారెస్ట్ బీట్ అధికారి రాంపల్లి విజయ్ కుమార్‌కు హరితమిత్ర అవార్డును రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రకటించినట్లు డీఎఫ్‌వో కిష్టాగౌడ్ తెలిపారు. నర్సరీల అభివృద్ధి, అటవీ భూముల ఆక్రమణను నివారించడం, అటవీసంపద తరలింపును అడ్డుకున్నందుకు జిల్లా నుంచి విజయ్‌కుమార్‌కు ఈ అవార్డు వచ్చినట్లు ఆయన తెలిపారు. హరితమిత్ర బిరుదుతోపాటు రూ.1లక్ష నగదు పురస్కారాన్ని ఆగస్టు 15న జరిగే స్వాతంత్ర్య దినోత్సవంలో ఇస్తామని చెప్పారు.

అటవీభూమిలో మొక్కలు నాటుతున్న బీట్ ఆఫీసర్ విజయ్‌కుమార్

# మాయ మాటలతో మోసం చేస్తున్న సీఎం

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు సీతయ్య




బొద్దుగొండలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతున్న సీతయ్య

**గూడూరు :** అమలుకు సాధ్యం కాని హామీలు ఇస్తూ సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాప సీతయ్య అన్నారు. గూడూరు మండలం బొద్దుగొండ గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన మండల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎంఐఎం పార్టీకి భయపడి సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచనా దినాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని, ఆర్భాటంగా ప్రకటించిన డబుల్ బెడ్‌రూం పథకంతో పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఎంతమందికి అందించారని, లక్ష ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. హైదరాబాద్‌ను ఇస్తాంబుల్, కరీంనగర్‌ను పారిస్, లండన్ చేస్తానని చెప్పిన సీఎం హామీలు ప్రజలను మభ్యపెట్టడానికేనన్నారు. అధికార పార్టీ నాయకుల నిజస్వరూపం బయటపడుతుందనే గ్యాంగ్‌స్టార్ నయీం కేసును నీరు గార్చారని తెలిపారు. రాష్ట్రంలో టీఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీయేనని, కార్యకర్తలు బూత్‌స్థాయి నుంచి పార్టీని పటిష్ట పర్చడానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మేరెడ్డి సురేందర్, వల్లెపు వెంకటేశ్వర్లు, ప్రదీప్‌రెడ్డి, సిరికొండ సంపత్, సమ్మెట సుధాకర్, కాల్నాని వేణుమాధవ్‌రెడ్డి, మేరుగు మల్లయ్య, ఉపేందర్‌రెడ్డి, చెవుల క్రాంతికుమార్, గుగులోత్ రాంబాబు పాల్గొన్నారు.

# విద్యా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు

### టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ శ్రీనివాస్



టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో ఎస్టీఎఫ్ఐ జెండాను ఆవిష్కరిస్తున్న లింగయ్య

**మహబూబాబాద్ ఎడ్యుకేషన్ :** సమరశీల పోరాటాలతో ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ ఆవారి శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో శనివారం స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్టీఎఫ్ఐ) పతాకాన్ని సీనియర్ సభ్యుడు ఎన్. లింగయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా విద్యారంగంలో అనేక సమస్యలు నెలకొన్నాయన్నారు. పది లక్షల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయకుండా విద్యారంగాన్ని నిర్లక్షం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పటం సరైంది కాదన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించే విధంగా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

జీవో నెంబర్ 223ను రద్దుచేసి ప్రధానోపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు కల్పించాలన్నారు. సమావేశంలో మల్లారెడ్డి, మురళీకృష్ణ, రమేష్ కుమార్, యాకూబ్, వెంకటేశ్వర్లు, లింగ్యానాయక్, కుమార్, శ్రీనివాస్, వెంకన్న, మహేష్, బాలునాయక్, బూర వెంకన్న, శ్యామలరావు, వెంకట్, మైసయ్య, రాజేందర్, లక్ష్మయ్య, రాజయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహమూద్ పట్నం కాంగ్రెస్ కమిటీ

**కేసముద్రం :** మండలంలోని మహమూద్‌పట్నం కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కాంబోజు శ్రీనివాస్‌ను నియమిస్తున్నట్లు గూడూరు బ్లాక్ కాంగ్రెస్ కన్వీనర్ గుగులోత్ దస్రూనాయక్ ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా వాంకుడోత్ వెంకన్న, గుగులోత్ కిషన్, నూనావత్ సోని, ప్రధాన కార్యదర్శిగా సంద ఎల్లయ్య, కార్యదర్శిగా వాంకుడోత్ వీరన్న, సిలివేరు లింగయ్య, కోశాధికారిగా బద్దుల తిరుపతి, గౌరవ అధ్యక్షుడిగా గాదె జగదీష్‌రెడ్డిలను నియమిస్తున్నట్లు చెప్పారు. కాంబోజు శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించి డీసీసీ అధ్యక్షుడు భర త్‌చందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రావుల రవి చందర్‌రెడ్డి, మండలాధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పేద ప్రజలకు అండ.. ఎర్రజెండా



మహబూబాబాద్ శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న నాగయ్య

- పాలకుల విధానాలపై పోరాడేందుకు సిద్ధంకండి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు నాగయ్య

**మహబూబాబాద్ టౌన్ :** నిత్యం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పేదప్రజలకు ఎర్రజెండా అండగా నిలుస్తోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జి.నాగయ్య అన్నారు. నిరుపేదల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు కొనసాగుతాయన్నారు. మహబూబాబాద్ పెరుమాండ్ల జగన్నాథభవన్‌లో సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా హాజరైన నాగయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని, వాటిని ఎండగట్టేందుకు ప్రజలు సంసిద్ధులు కావాలని పిలుపునిచ్చారు. నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని గొప్పలు చెప్పుకున్న మోదీ ప్రభుత్వం ధరలు తగ్గించకపోగా పేదలపై భారం మోపిందని విమర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని తెలంగాణ సర్కార్ ప్రశ్నించే గొంతుకలను నొక్కుతు నిర్బంధ పాలన సాగిస్తోందని చెప్పారు. జీఎస్టీతో పేదలకు ఒరిగిందేమీ లేదని, అది బడా పెట్టుబడి దారులకు మేలుగా మారిందని చెప్పారు.

ఒక్క ఎకరాకు నీరు ఇవ్వని కేసీఆర్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమయ్యారన్నారు. పాలకుల విధానాలపై పోరాడేందుకు ప్రతి ఒక్కరు ఎర్రజెండా చేబూని ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి సమ్మెట రాజమౌళి, గాడిపల్లి ప్రమీల, నాగన్న, సీతారాం, శ్రీనివాస రెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో విద్యార్థులకు యూనిఫాం అందించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి శాంతకుమార్

**మహబూబాబాద్ ఎడ్యుకేషన్ :** జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఇప్పటి వరకు యూనిఫాం అందించకపోవటం దురదృష్టకరమని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి శాంతకుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు అయి నప్పటికీ సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు యూనిఫాం అందించకపోవటంతో పాత దుస్తులే ధరిస్తున్నారన్నారు. ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున కూడా పాత యూనిఫాం వేసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా విద్యార్థులకు యూనిఫాం అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## 'పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి'

**మహబూబాబాద్ ఎడ్యుకేషన్ :** విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)జిల్లా కో-కన్వీనర్ అల్లెపు రంజిత్ అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉన్న పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీఎస్‌పీఎస్సీ కమిషన్ సభ్యుల వేతనాలు మూడు రేట్లు పెంచటం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ నోటిఫికేషన్ కూడా సక్రమంగా వేయడం లేదన్నారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామన్నారు. సమావేశంలో నవీన్, సతీష్, శరత్, సాయి, గౌతమ్, నసిరిన్, కావ్య, అద్వైత, రమ్య పాల్గొన్నారు.

## మద్యం మత్తులో సర్కార్ దవాఖానలో వ్యక్తి చిందులు

లేబర్ రూమ్ అద్దాలు ధ్వంసం ● పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు



జిల్లా ఆస్పత్రిలో పగిలిన లేబర్ రూమ్ అద్దాలు

**మహబూబాబాద్ క్రైం :** మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రిలో ఓ వ్యక్తి మద్యం మత్తులో శుక్రవారం అర్ధరాత్రి చిందులు వేశాడు. లెబర్ రూమ్ అద్దాలు పగులగొట్టి ఆస్పత్రి సిబ్బందిపై దాడికి యత్నించాడు. టౌన్ సీఐ జబ్బార్ కథనం ప్రకారం... మహబూబాబాద్ మండలం శనిగపురం గ్రామానికి చెందిన గర్భిణీ బానోత్ శారదను డెలివరీ కోసం శుక్రవారం జిల్లా ఆస్పత్రికి తీసుకవచ్చారు. అయితే ఆమెకు పురిటి నొప్పులు రాకపోవడంతో రాత్రి వరకు వైద్యులు ఆపరేషన్ చేయలేదు. రాత్రి సమయంలో శారదకు ఆపరేషన్ చేయడానికి లేబర్ రూమ్(ప్రసూతి గది)కి తీసుకెళ్లారు. ఇంత లేటుగా ఆపరేషన్ నిర్వహిస్తారా అని శారద భర్త నరేష్ మద్యం సేవించి చిందులు వేస్తూ వైద్యులతో వాగ్వాదానికి దిగాడు. అంతటితో ఆగకుండా లేబర్ రూమ్‌లోని చైర్‌తో అద్దాలను ధ్వంసం చేశాడు. ఆపై వైద్యులు, సిబ్బందిపై దాడికి యత్నించాడు. కాగా ఈ విషయంపై శనివారం ఆస్పత్రి సూపరింటెండెంట్ భీంసాగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని టౌన్ సీఐ జబ్బార్ తెలిపారు.

# అడవులు అంతరించడంతో వాతావరణ కాలుష్యం

### డీఎస్పీ రాజమహేంద్రనాయక్

**మహబూబాబాద్ టౌన్ :** రోజురోజుకు అడవులు అంతరించి పోవడంతో వాతావరణంలో సమతుల్యత లోపించి మానావళి మనుగడకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని మానుకోట డీఎస్పీ రాజమహేంద్రనాయక్ అన్నారు. మహబూబాబాద్ పట్టణ శివారు హస్థినాపురం కాలనీలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటి ట్రీగార్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాజహేంద్రనాయక్ మాట్లాడుతూ పచ్చదనం పెరిగితేనే పుష్కలంగా వర్షాలు కురుస్తాయని చెప్పారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి ముందు తరాలకు వృక్షాలను అందించాలన్నారు. సమష్ఠి కృషితోనే హరితహారం విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. మొక్కలు నాటడడమే కాదు వాటిని సంరక్షించాలని సూచించారు.



మహబూబాబాద్ హస్తినాపురం కాలనీలో మెక్కలు నాటుతున్న డీఎస్పీ రాజమహేంద్రనాయక్

కార్యక్రమంలో జబ్బార్, దైద వెంకన్న, విద్యాసాగర్, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణమూర్తి, భాగ్యలక్ష్మి, సలీమ్, రాంప్రసాద్, గాయత్రి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**మహబూబాబాద్ ఎడ్యుకేషన్ :** మహబూబాబాద్ కృష్ణ కాలనీలోని శ్రీచైతన్య ఈటెక్నోస్కూల్‌లో శ్రీకృష్ణుడి జన్మాష్టమి పురస్కరించుకుని శనివారం చిన్నారులు శ్రీకృష్ణుడి వేషధారణలు వేశారు. చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మధు, ఏవో సుధాకర్, ప్రభావతి, చిన్నారులు వర్షిత్‌గౌడ్, నిక్షిత గౌడ్ పాల్గొన్నారు.

## అంధకారంలో వెంకటాపురం

**నెల్లికుదురు :** మండలంలోని శ్రీరామగిరి శివారు వెంకటాపురం గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో గ్రామం రాత్రిళ్లు అంధకారంగా మారుతోంది. వారం రోజుల క్రితం గ్రామానికి విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్ కాలిపో యింది. విద్యుత్ అధికారులకు సమాచారం అందించినా స్పందించడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రిళ్లు దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని, అధికారులు స్పందించి ట్రాన్స్ ఫార్మర్‌కు మరమ్మతు చేయాలని కోరుతున్నారు.

## 'సీఐటీయూ మహాసభలను విజయవంతం చేయాలి'

**నెల్లికుదురు :** జిల్లా కేంద్రంలో ఈ నెల 16న నిర్వహించే సీఐటీయూ మహా సభలను విజవంతం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి బాబుగౌడ్ తెలిపారు. మండలకేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ని సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి, కేంద్ర, రాష్ట్రాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించడానికి ఈ మహా సభలు వేదిక కానున్నాయన్నారు. భవన నిర్మాణ కార్మికులకు జమయ్యే సెస్‌లు వారికే అందించాలన్నారు. ఆశా వర్కర్లుకు పెంచిన వేతనాలు చెల్లించాలన్నారు. అంగన్‌వాడీలను వేధించే 14 జీవోను ఉపసంహరించుకోవలన్నారు. కార్య క్రమంలో దొంతుల ఐలయ్య, యాకయ్య, రాంమూర్తి, కృష్ణమూర్తి, నాగన్న, శివ, పద్మ, విజయ, వీరలక్ష్మి, ఉపేందర్ పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి

# ఉద్యమాలు

ఏఐఎస్ఎఫ్ నాయకులు ● ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

**మహబూబాబాద్ ఎడ్యుకేషన్ :** రాష్ట్రంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఉద్యమాలకు సిద్ధం కావాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకాంబ్రం అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో శనివారం 82వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. 1936 ఆగస్టు 12న లక్నోలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించి దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 'స్వాతంత్ర్యం నా జన్మహక్కు' ని నినదించిందన్నారు. చదువుతూ పోరాడు.. చదువుకై పోరాడు అనే నినాదంతో విద్యారంగ సమస్యల పరిష్యారం కోసం ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో శ్రావణ్, లక్ష్మణ్, సాయికుమార్, మహేందర్, నవీన్, విజయ్, వీరన్న, శ్రీకాంత్ పాల్గొన్నారు.



మహబూబాబాద్‌లో ఏఐఎస్ఎఫ్ జెండా ఆవిష్కరిస్తున్న యాకాంబ్రం

## సాదాబైనామాలో అవినీతిని అరికట్టాలి

### రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టివెంకన్న

**మహబూబాబాద్ టౌన్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సాదాబైనామాలో అవినీతికి తావులేకుండా చూడాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టివెంకన్న విజ్ఞప్తి చేశారు. మహబూబాబాద్‌లో శనివారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు మేలుచేయాలనే సదుద్దేశంతో అనేక ఏళ్ల కిందట తెల్లకాగితాలపై రాసుకొని భూములు కొనుగోలు చేసిన వారికి ప్రభుత్వం పట్టాలు ఇచ్చేందుకు చేపట్టిన బృహత్తర కార్యక్రమం సాదాబైనామాలో అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. అలాంటి వాటికి తావులేకుండా ఉన్నతాధికారులు దృష్టి సారించాలన్నారు. రైతు సమస్యలపై ఈ నెల 17న అన్ని మండల కేంద్రా ల్లో రైతుసంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గునిగంటి రాజన్న, యాకూబ్‌రెడ్డి, పుల్లయ్య, సోమయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

## జనావాసాల నడుమ తెగిన విద్యుత్ వైరు : తప్పిన ప్రమాదం

**కేసముద్రం :** స్టేషన్ కేసముద్రం పాతబజారులో శనివారం ఉదయం కోతులు విద్యుత్ తీగలపై ఎక్కి ఆడుతుండగా తీగలు ఒకదానికొకటి తాకి ఒక వైరు తెగి రోడ్డుపై పడింది. వైరు తెగిపడిన సమయంలో రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సిబ్బంది వెంటనే స్పందించి గంటన్నర శ్రమించి సరఫరాను పునరుద్ధరించారు.



పాతబజారులో తెగిపడిన విద్యుత్ వైరు

## 'ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి'

**నెల్లికుదురు :** 2017-18 సంవత్సరానికి ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో హరిప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి 20 యూనిట్లు మంజూరయ్యాయని ఆసక్తి గల నిరుద్యోగులు ఈ నెల 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధిని పొంది జీవితాలను బాగు చేసుకోవాలన్నారు.

## ఎస్‌జీఎఫ్‌ఐ తొర్రూరు జోన్ కమిటీ ఎన్నిక

**తొర్రూరు:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తొర్రూరు జోన్ కమిటీని శనివారం మండలంలోని కంఠాయపాలెం గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా పల్లె నర్సయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017-18 స్కూల్స్ గేమ్స్‌ను అందరి సహకారంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యాయమ ఉపాధాయుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సతీష్, జిల్లా కార్యదర్శి వెంకటయ్య, శ్యాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి, హెచ్‌ఎంలు వేణుమాధవరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి పలువురు వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


నర్సయ్య

## శివాలయంలో ధ్వజస్తంభం శుద్ధీకరణ


ధ్వజస్తంభానికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

**నర్సింహులపేట:** మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో శనివారం ధ్వజస్తంభం శుద్ధీకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయం వ్యవస్థాపకులు అన్నవర్జుల సూర్యప్రకాష్ లక్ష వ్యయంతో తయారు చేయించిన ఇత్తడి రింగులను ఎమ్మెల్యే రెడ్యానాయక్ ధ్వజస్తంభానికి అమర్చారు. అనంతరం ఆలయ పూజారి దేవేంద్రశర్మ పర్యవేక్షణలో పూర్ణకుంభం, పుణ్యవచనం, గణపతి పూజ, కంకన పూజతో పాటు హోమం నిర్వహించారు. స్వామివారికి మొక్కులు సమర్పించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. కార్యక్రమంలో తొర్రూరు డీఎస్పీ రాజారత్నం, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు టేకుల యాదగిరిరెడ్డి, కాలసాని దామోదర్‌రెడ్డి, ఎస్సై సీహెచ్ నగేష్, మందుల ఎల్లయ్య, ఎమ్డీ ఖాజామియా, గుండమల్ల రవికుమార్, సంజీవ, వెంకటేశ్వరరెడ్డి, మంచినీళ్ళ లక్ష్మినారాయణరెడ్డి, బొల్లం రమేష్‌పాల్గొన్నారు.

# నేర నివారణకు సీసీ కెమెరాలు

### తొర్రూరు డీఎస్పీ రాజారత్నం


సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న డీఎస్పీ రాజారత్నం

**చిన్నగూడూరు:** నేరాల నివారణకు సీసీ కెమెరాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తొర్రూరు డీఎస్పీ జి. రాజారత్నం అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూరు సబ్ డివిజన్‌లోని ఆయా పోలీస్‌స్టేషన్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసులకు చిక్కిన నిందితుల వివరాలు ఆన్‌లైన్ పొందుపరుస్తామన్నారు. ఆధార్ నెంబర్‌తో పాటు, చేతివేళ్ల ముద్రలు తీసుకుని ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేస్తామన్నారు. అక్రమ వ్యాపారం, నేరం చేసిన వారి వివరాలు ఓ స్టేషన్ నుంచి మరో స్టేషన్‌ను అనుసంధానం చేసి నిందితుల పై నిఘా పెడతామన్నారు. కార్యక్రమంలో మరిపెడ సీఐ శ్రీనివాస్ నాయక్, ఎస్ఐ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

**పర్యావరణ పరిరక్షణ ప్రతీ పౌరుడి నైతిక బాధ్యత**

పర్యావరణ పరిరక్షణ ప్రతీ పౌరుడి నైతిక బాధ్యతని తొర్రూరు డీఎస్పీ రాజరత్నం అన్నారు. మూడో విడత హరితహారంలో భాగంగా మండలంలోని జయ్యారం గ్రామంలో స్థానిక ఎస్ఐ.చీరాల అరుణ్‌కుమార్ నేతృత్వంలో 400మొక్కల నాటారు. కార్యక్రమంలో మరిపెడ సీఐ శ్రీనివాస్, నాయకులు వల్లూరి కృష్ణరెడ్డి, వల్లూరి వెంకటరెడ్డి, బొల్లంపల్లి శ్యాంసుందరరెడ్డి, సర్పంచ్ లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు


శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

**దంతాలపల్లి:** మండల కేంద్రంలోని అక్షర స్కూల్‌లో శనివారం శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ యాకయ్య, డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సతీష్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 'జంగా' పరామర్శ


మృతుడి కుమారులను పరామర్శిస్తున్న జంగా రాఘవరెడ్డి

**తొర్రూరు:** మండలంలోని గుర్తూరు గ్రామంలో పంజాల రామచంద్రయ్య పెద్దగౌడ్(90)సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. శనివారం కాంగ్రెస్ నియోజకవర్గఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి మృతుడి కుమారులు పంజాలమధు, అశోక్, సత్యం, సోమన్నను పరామర్శించారు. కార్యక్రమంలో నిరంజన్‌రెడ్డి, రవీంద్రచారి,ఉమ్మగానిశ్రీనివాస్‌గౌడ్,కాసర్లరంగయ్య, బోయినిరాజేష్ పాల్గొన్నారు.

## రూ.9వేల విలువైన గుట్కాలు స్వాధీనం

**తొర్రూరు:** మండల పరిధిలో గుట్కాలను విక్రయిస్తున్న ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై డి.రమణమూర్తి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ పట్టణ కేంద్రానికి చెందిన తవిసి ప్రభాకర్, వెలికట్ట సమీపంలోని రామ్‌దేవ్‌బాబాహోటల్‌కు చెందిన సుభాని, చింతలపల్లి సమీపంలోని భూసాని వెంకన్న వద్ద రూ.9వేల విలువైన గుట్కాలను స్వాధీనం చేసుకొని కేసునమోదు చేసినట్లు తెలిపారు. గుట్కాలు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు.

**చిన్నగూడూరులో..**

**చిన్నగూడూరు:** మండల కేంద్రంలో నిషేధిత అంబర్, గుట్కా, పాన్‌పరాగ్‌లను ఎస్ఐ అరుణ్‌కుమార్ పట్టుకున్నారు. శనివారం మండలకేంద్రంలో గుట్కావిక్రయాలు జరుపుతున్నారన్నా సమాచారం మేరకు దాడి చేసి వెయ్యి రూపాయల విలువ కలిగిన గుట్కాలను సీజ్ చేశారు.గుట్కా అమ్మకం దారుల వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.

**దంతాలపల్లిలో..**

**దంతాలపల్లి:** మండల కేంద్రంలోని పలు కిరాణ షాపులలో ఏఎస్సై అఫ్జల్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. జగదీష్ దుకాణంలో అంబర్ ప్యాకెట్లు లభించగా అతడిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## అమరుల స్ఫూర్తి యాత్రను అడ్డుకోవడం తగదు


నోటికి నల్లగుడ్డలు కట్టుకుని నిరసన తెలుపుతున్న నాయకులు

**తొర్రూరు:** జేఏసీ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ అమరవీరుల స్ఫూర్తి యాత్రను ప్రభుత్వం అడ్డుకోవడం తగదని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నోటికి, చేతులకు నల్లగుడ్డలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావ ప్రకటన స్వేచ్ఛను అడ్డుకునే విధంగా ప్రభుత్వం వ్యవహరించడం తగదన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోని అవకతవకలను కప్పి పుచ్చుకోవడానికి ప్రజాస్వామిక వాదుల గొంతు నొక్కడం సరికాదన్నారు. అక్రమ అరెస్టులను, కేసులను వెంటనే రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, యాదగిరి, రమేష్, పాష, సంపత్, బందు శ్రీను, యాకసోములు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు మీజిల్స్ రూబెల్లా టీకాలు వేయించాలి

**తొర్రూరు:** తొమ్మిది నెలల నుంచి 15ఏళ్ల లోపు బాల బాలికలకు తప్పని సరిగా మీజిల్స్ రూబెల్లా టీకాలను వేయించాలని పీహెచ్‌సీ వైద్యుడు విజయ్‌కుమార్ కోరారు. శనివారం పట్టణ కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో తొర్రూరు లయన్స్ క్లబ్ సహకారంతో విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ నెల 17 నుంచి మీజిల్స్ రూబెల్లా టీకాలను వేస్తామన్నారు. కార్యక్రమంలో తొర్రూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మిర్యాల సతీష్‌రెడ్డి, ఎండీయా కూబ్, ఉపాధ్యాయుడు నాగరాజు, హెల్త్ సూపర్‌వైజర్ లంక కొండయ్య పాల్గొన్నారు.

**వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

**దంతాలపల్లి:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం మీజిల్ రూబెల్లా వ్యాక్సిన్ వాల్ పోస్టర్‌ను సీహెచ్‌వో బోడ బాలాజీనాయక్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలోని 12 సబ్‌సెంటర్లలో ఆగస్టు 17 నుంచి సెప్టెంబరు 23 వరకు 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు వ్యాక్సిన్ ఇస్తామన్నారు. కార్యక్రమంలో వైద్యులు అక్షయ్‌కుమార్, సీతారామరాజు, సూపర్‌వైజర్లు వెంకన్న, కాంతమ్మ, సత్యనారాయణ, వెంకన్న, స్టాఫ్‌నర్స్ ఇందిర, పద్మ, ఏఎన్ఎంలు సుభద్ర, కళావతి, కల్పన,వసుమతి పాల్గొన్నారు.

## స్వరాష్ట్రంలో దళితులకు రక్షణ కరువు

**తొర్రూరు:** స్వరాష్ట్రంలో దళితులకు రక్షణ కరువైందని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు నకిరెకంటి యాకయ్య అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అగ్రకులాల దాడులు పెరిగిపోవడంతో పాటు ప్రభుత్వ వివక్షత పెరిగిపోతుందన్నారు. సిరిసిల్లా జిల్లాలో ఇసుక మాఫీయాతో చేతులు కలిపిన పోలీసులు దళితులను ఇష్టానుసారంగా చితుకబాదడంతో పాటు అక్రమ కేసులు బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటనకు బాధ్యులైన ఎస్పీతో పాటు పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో వెల్పుల రమేష్, బొర్ర కుమార్, బచ్చలి వెంకన్న, మహంకాళి జగన్, ఆంజనేయులు, సంకినేని శ్రీనివాస్, నరేష్, యాకయ్య పాల్గొన్నారు.

## డెలివరి రూంలో అటెండర్‌కు తేలుకాటు

**దంతాలపల్లి:** మండల కేంద్రంలోని పీహెచ్‌సీ డెలివరి రూంలో అటెండర్ ఏలకొండకు శనివారం తేలు కాటేసింది. దీంతో వైద్యులు ఏలకొండకు చికిత్స చేశారు. ఆయన డెలివరి రూం ఊడ్చుతున్న క్రమంలో తేలుకాటేసిందని సిబ్బంది తెలిపారు.

## రేపు దంతాలపల్లిలో రక్తదాన శిబిరం

**దంతాలపల్లి:** మండల కేంద్రంలోని అక్షర స్కూల్‌లో సోమవారం వరంగల్ రెడ్ క్రాస్ సోసైటి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కెనాల్ పనులను అడ్డుకుంటే చర్యలు

**దంతాలపల్లి:** ఎస్సారెస్పీ డీబీఎం 60 నుంచి వెళ్లే 9ఆర్ ఉప కెనాల్ పనులను అడ్డుకుంటే చర్యలు తీసుకుంటామని ఎస్సారెస్పీ డీఈఈ మోతీలాల్ అన్నారు. శనివారం మండలంలోని ఆగపేట శివారు తండాల రైతులతో ఆయన మాట్లాడుతూ వచ్చే ఆగస్టు నుంచి శ్రీరాంసాగర్ జలాలు వస్తున్నాయని, కెనాల్ పనులు చేసుకునేందుకు సహకరించాలన్నారు. గతంలో కెనాల్ తవ్వకం కిదం భూములు కోల్పోయిన రైతులందరికి నష్టపరిహారం ఇచ్చామన్నారు. కేవలం 700 మీటర్ల కెనాల్ పనులు మాత్రమే నిలిచిపోయాయనాన్నారు.ఏఈఈవేణుపాల్గొన్నారు.

## దళిత కాలనీల్లో అంతర్గత రోడ్లు నిర్మించాలి

**మరిపెడ:** దళిత కాలనీల్లో అంతర్గత రోడ్లు నిర్మించాలని కేవీపీఎస్ జిల్లాఅధ్యక్షుడు ఐనాల పరుశురాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మరిపెడలో ఆయన మాట్లాడుతూ మండలంలోని తాళ్ల వూకల్ దళిత కాలనీలో మౌలిక వసతులపై సర్వే నిర్వహించామన్నారు. కాలనీలో అంతర్గత రోడ్లు, వీధి దీపాలు, సైడ్ కాల్వలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎల్లయ్య, విజయ్, వెంకన్న, వెంకటేష్, మల్లయ్య, వీరన్న, భిక్షం, రమేష్, వెంకన్న పాల్గొన్నారు.

## శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలి

**దంతాలపల్లి:** మండల కేంద్రంలో శ్మశాన వాటిక కోసం స్థలం కేటాయించాలని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు దాసరి మల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ శ్మశాన వాటిక లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో సుతారపు వీరయ్య, యాకయ్య, యాకేష్, నారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

**చిన్నగూడూరు:** విద్యార్థులు భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోలేపాక వెంకన్న అన్నారు. ఆసంఘం 82వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యా ప్రయివేటీకరణ వల్ల పేత విద్యార్థులకు విద్య అందడం లేదన్నారు. ఆర్భాటంగా ప్రారంభించిన గురుకులాల్లో నాణ్యమైన బోధన,వసతిలేమితో విద్యార్థులుఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.

## మధ్యాహ్న భోజన నిర్వాహకులు జాగ్రత్తలు వహించాలి

**తొర్రూరు:** పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిర్వహించే ఏజెన్సీ నిర్వాహకులు జాగ్రత్తల వహించాలని మండల విద్యశాఖాధికారి మహంకాళి బుచ్చయ్య కోరారు. శనివారం పట్టణ కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో తొర్రూరు, పెద్దవంగర, ,దంతాలపల్లి మండలాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో వంట గదుల నిర్మాణం కోసం నిధులు మంజూరైనట్లు తెలిపారు. వంట ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

**తొర్రూరు:** ప్రజలు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ స్వరూప్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని వెలికట్ట గ్రామంలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బందు శ్రీనివాస్, డాక్టర్లు సాయిభార్గవ్, జంపాలనరేష్, బాలవికాస ప్రతినిధులు రాము, ప్రభాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కాంప్లెక్స్, ఎస్పీ భవనాలకు..
# లైన్ క్లియర్



ప్రస్తుత ఎస్పీ ఆఫీస్ సమీపంలోని ప్రభుత్వ అసైన్డ్ భూమిలో సాగవుతున్న పంటలు

**భూసేకరణకు ప్రభుత్వం నుంచి రూ.3 కోట్లు**

**మహబూబాబాద్,ఆంధ్రజ్యోతి :** రాష్ట్రంలోని ఆరు జిల్లాల కొత్త కలెక్టరేట్‌లు, ఎస్పీ కార్యాలయాల నిర్మాణాల కోసం స్థలాల ఎంపిక ఈ నెలాఖరులోపు చేయడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మహబూబాబాద్ జిల్లా కొత్త భవనాలకు లైన్ క్లియర్ అయింది. ఇటీవలనే ముఖ్యమంత్రి కేసీఆర్ కలెక్టర్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలపై సమీక్ష అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ ఉన్నతాధికారులతో సమావేశమైన సందర్భంగా జిల్లాలో అధికారులు గుర్తించిన సాలార్‌తండ సమీపంలోని అసైన్డ్ భూవివాదాన్ని పరిష్కరించి స్థలాన్ని ఎంపిక చేయడం కోసం వాస్తు నిపుణులు, ఆర్కిటెక్, జియాలజిస్టులతో కూడిన కమిటీని పంపడానికి నిర్ణయం తీసుకున్నారు.

**త్వరలో స్థల పరిశీలన కమిటీ...**

కలెక్టర్ కాంప్లెక్స్ కోసం కలెక్టర్ ఎంపిక చేసిన స్థలాన్ని పరిశీలించేందుకు త్వరలోనే స్థల పరిశీలన కమిటీ రానున్నట్లు జిల్లా అధికారులు చెబుతున్నారు. దీనికి తోడు ప్రస్తుతం కలెక్టరేట్ కాంప్లెక్స్, ఎస్పీ భవన సముదాయాల నిర్మాణాల కోసం స్థల సేకరణకు రూ.3 కోట్లు అవసరమని జిల్లా అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. దీనికి అనుగుణంగా ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి స్పందించినట్లు సమాచారం. మహబూబాబాద్ జిల్లా ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోనే అన్ని శాఖల జిల్లా కార్యాలయాలు ఉండేలా నూతన నిర్మాణాల కోసం స్థలాలు ఎంపిక చేయాలని ఆదేశించిన విషయం విదితమే. అప్పట్నుంచే మహబూబాబాద్ జిల్లా కేంద్రం నలుదిశాల ఉన్న ప్రభుత్వ భూముల గుర్తింపునకై రెవెన్యూ అధికారులను కలెక్టర్ ప్రీతిమీనా ఆదేశించారు.

**ప్రజలకు రవాణా సౌకర్యంగా ఉండేలా...**

కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు స్వయంగా పలుమార్లు ప్రభుత్వ భూముల వివరాలను తెప్పించుకుని స్వయంగా సందర్శించి జాతీయ రహదారులు, ఉత్తర, దక్షిణ మార్గాలను కలిపే ప్రధాన రైల్వేస్టేషన్‌కు చేరువలో ఉండేలా, జిల్లాలోని 16 మండలాల గ్రామాల ప్రజానీకం వచ్చి వెళ్లడానికి ప్రయాణానుకూలమైన స్థలాలను గుర్తించారు. ఈ మేరకు నివేదికలు ప్రభుత్వానికి పంపించారు. కలెక్టరేట్ కాంప్లెక్స్ కోసం 365 జాతీయ రహదారిలోని మహబూబాబాద్-కురవి రోడ్డుపై జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న సాలార్‌తండ ప్రాంతంలోని 32 ఎకరాల భూమిని దాదాపు ఖరారు చేశారు.

**అసైన్డ్ భూవివాదం ఇలా..**

సాలార్‌తండా ప్రాంతంలో కలెక్టరేట్ కాంప్లెక్స్ నిర్మాణ బోర్డు సైతం ఏర్పాటు చేసి మార్కింగ్ వేయడానికి భూమి చదును పనులు చేపట్టడానికి చేసిన ప్రయత్నాలు సఫలం కాలేదు. పలుమార్లు అధికారులు చేపట్టబోయిన పనులను తండావాసులు అడ్డుకున్నారు. ఒక దశలో కలెక్టర్ కాంప్లెక్స్ బోర్డును కాల్చేశారు. అది అసైన్డ్ భూమి అని, తమకు ప్రభుత్వమే జీవనోపాధి పొందెందుకు పట్టాలిచ్చిందని తండావాసులు ఆందోళనకు దిగడం, పనులను అడ్డుకోవడంతో ఈ వివాదం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీంతో జిల్లా అధికారులు ఆ భూమిపై ఉన్న అర్హులైన వారి వద్ద సరైన ఆధారపత్రాలు ఉంటే పరిహారం చెల్లించడానికి సుముఖత వ్యక్తం చేశారు. వివాదాన్ని పరిష్కరించే దిశగా ఉన్నతాధికారులకు నివేదికలు అందజేశారు.

**ఉన్నచోటే ఎస్పీ, భవనాలు...**

మహబూబాబాద్ ఎస్పీ కార్యాలయం, అనుబంధ భవనాలు, పరేడ్ గ్రౌండ్, ఇతరత్రా వాటి కోసం సుమారు 30 ఎకరాల ప్రభుత్వ భూముల కోసం రెవెన్యూ అధికారులు పలు ప్రాంతాలను పరిశీలించారు. భద్రాచలం-వలిగొండ జాతీయ రహదారిగా గుర్తించిన మహబూబాబాద్-బయ్యారం రోడ్డులోని గుమ్ముడూరు ప్రభుత్వ భూమిని పరిశీలనకు తీసుకున్నారు. అక్కడే పోలీసుల భవన సముదాయాల నిర్మాణానికి నివేదికలు చేపట్టారు. చివరికి పోలీస్ ఉన్నతాధికారి పరిశీలన అనంతరం ప్రస్తుతం ఎస్పీ ఆఫీస్‌గా ఉపయోగిస్తున్న ఐటీఐ కాలేజీలోనే దాన్ని యథాతదంగా కొనసాగిస్తూ ప్రస్తుతం పోలీసులు తమ అవసరాలకు వాడుకుంటున్న ఆరు ఎకరాల ప్రభుత్వ భూమికి తోడు మరో 10 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్కడే సమకూర్చేందుకు సన్నాహాలు చేపట్టారు.

**ఎస్పీ భవనాల వద్ద వివాదమే...**

మానుకోట ఎస్పీ ఆఫీస్ సమీప స్థలాల్లో ఇతర భవనాలు నిర్మించడానికి చేపట్టిన చదును పనులకు అసైన్డ్ భూముల వివాదం తప్పలేదు. ఆ భూముల్లో తమకు పట్టాలున్నాయంటు బాబునాయక్‌తండా, సాంక్రియతండా వాసులు అడ్డుకున్నారు. దీంతో ఇక్కడ కొత్త భవనాల నిర్మాణ పనులు ఆదిలోనే ఆగిపోయాయి. ప్రస్తుతం ఆభూముల్లో కొంత వరకు పిచ్చిచెట్లు మొలచి ఉండగా మరికొద్ది ప్రాంతంలో వివిధ పంటలు సాగవుతున్నాయి. జీవనోపాధికి ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూములు లాక్కుంటే ఊరుకునేది లేదని పట్టాదారులు స్పష్టం చేస్తున్నారు. కాగా, ఏదేమైన ఎస్పీ కార్యాలయం ప్రస్తుతం కొనసాగుతున్న ఐటీఐ భవనంలో యథాతధంగా ఉంటుందని, ఇతర భవన సముదాయలు అక్కడే చేపడతారని అధికారులు తేల్చిచెబుతున్నారు.

**భూసేకరణకు రూ.3 కోట్లు..**

మానుకోటలో కొత్త కలెక్టర్ కాంప్లెక్స్, ఎస్పీ భవన నిర్మాణాల వివాదం పరిష్కరించేందుకు భూసేకరణ కోసం మొత్తం రూ.3 కోట్లు కావాలని అధికారుల సిఫార్సుకు అనుగుణంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందించినట్లు తెలుస్తోంది. త్వరలోనే మహబూబాబాద్‌లో కలెక్టర్ కాంప్లెక్స్ కోసం ఎంపిక చేసిన వాస్తునిపుణులు, అర్కిటెక్, జియాలజిస్టలతో కూడిన కమిటీ త్వరలోనే ఇక్కడికి వచ్చి వివాదాన్ని పరిష్కరించి స్థల ఎంపిక ఖరారు చేసి వెళ్తుందని చెబుతున్నారు. కాగా, కలెక్టర్ కాంప్లెక్స్, ఎస్పీ భవనాల కోసం ఎంపిక చేసిన స్థలాల్లో అసైన్డ్‌భూ పట్టాలు ఉంటే..అర్హులైన అధారపత్రాలు కలిగి ఉన్న వారికే ప్రభుత్వం ద్వారా పరిహారం చెల్లిస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ దామోదర్‌రెడ్డి 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు. ఇందు కోసం ప్రభుత్వం రూ.3 కోట్లు ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేసిందని చెప్పారు. దీంతో ఆయా స్థలాల్లో సర్కార్ భవనాలు ఖాయమని తేటతెల్లమవుతోంది. నిర్మాణాలు కూడ సెప్టెంబర్‌లో ప్రారంభిస్తారని చెబుతున్నారు.

# కోదండరాం అరెస్టు అప్రజాస్వామికం

**బయ్యారం :** అమరవీరుల స్ఫూర్తి యాత్రలో భాగంగా కామారెడ్డి జిల్లాలోని బస్వాపూర్ గ్రామంలో కోదండరాం, జేఏసీ బృందాన్ని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని న్యూడెమోక్రసీ రీజినల్ కమిటీ నాయకులు సీతారామయ్య పేర్కొన్నారు. కోదండరాం అరెస్టును నిరసిస్తూ ఎన్డీ నేతలు శనివారం బయ్యారంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర సాధనకు ఉద్యమించిన కోందడరాంను టీఆర్ఎస్ ప్రభుత్వం అరెస్టు చేయడం హేయమైన చర్యన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతోందని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్ నియంతలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో నాయకులు సూర్యం, తిరుమలేశ్, లచ్చయ్య, రమేష్, ధనుంజయ్య, వీరభద్రం, రాకేష్ పాల్గొన్నారు.




బయ్యారంలో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎన్డీ నేతలు

# కులవృత్తులకు సర్కార్ పునరుజ్జీవం

**రూ.5వేల కోట్లతో గొల్ల,కుర్మలకు ఉపాధి**

**పార్టీ మారడంపై విమర్శలు పట్టించుకోను**

**డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్**

**సీరోలులో లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

**కురవి :** జీవనోపాధి కోల్పోయిన వెనుకబడిన కులవృత్తులకు ప్రభుత్వం పునరుజ్జీవం పోస్తోందని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాదవులకు గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కురవి మండలం సీరోలు గ్రామంలో 44మంది యాదవులకు రూ.55లక్షల విలువ చేసే 924గొర్రెలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్యా మాట్లాడుతూరూ.5వేల కోట్లతో తెలంగాణలోని 2లక్షల మంది యాదవులందరికీ సీఎం కేసీఆర్ జీవనోపాధి కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఒక్కో లబ్ధిదారుడికి రూ.1.25లక్షలతో 21గోర్రు 75శాతం సబ్సిడీతో ప్రభుత్వం అందిస్తోందని అన్నారు. ఇప్పటికే జీవనోపాధి ఆధారంగా జీవించే చాకలి, మంగళి, పూసలి, కుమ్మరి వంటి సబ్బండ కులాలకు రూ.1000కోట్లతో ఓ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేస్తోందన్నారు. గత ప్రభుత్వాల్లో రూ.50పెన్షన్‌కే సొంతపార్టీ వారా, కాదా? అని చూసుకునేవారని, టీఆర్ఎస్ ప్రభుత్వం అన్నిపార్టీల వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. పారదర్శకతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఇది సీఎం కేసీఆర్ గొప్పతనమన్నారు. ఈ పథకం ద్వారా జిల్లాలో 20,881మంది యాదవులకు లబ్ధి చేకూరుతుందన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అమలుచేస్తున్నారని కొనియాడారు.

**పార్టీ మారడంపై విమర్శలు పట్టించుకోను..**

తాను కాంగ్రెస్ నుంచి గెలిచి టీఆర్ఎస్‌లో చేరడాన్ని కొందరు విమర్శిస్తున్నారని, అటువంటి విమర్శలను పట్టించుకోనని రెడ్యా అన్నారు. కాంగ్రెస్‌లో సరైన నాయకత్వం లేదని, మరో పదేళ్లవరకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదన్నారు. కేవలం డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారానని స్పష్టం చేశారు. వెటర్నరీ డాక్టర్ రాంచంద్రు నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్రనాయకులు వెడవల్లి రాజవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ కొంతం కవిత, వైస్ ఎంపీపీ పెద్ది వెంకన్న, టీఆర్ఎస్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, బిక్కోజి, జె.వెంకన్న టి.రాంచంద్రు నాయక్, ఎర్రంరెడ్డి సుధాకర్‌రెడ్డి, ప్రతాపని బిక్షమయ్య, కన్నెగంటి వెంకటరమణ, ధన్‌సింగ్‌నాయక్, మక్కల వెంకన్న పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో రెండు దుక్కిటెద్దులు మృతి

**గూడూరు :** గూడూరు శివారు బందాలగడ్డతండాకు చెందిన గిరిజన రైతు బానోత్ మొగిలికి చెందిన రెండు దుక్కిటెద్దులు శనివారం విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందాయి. శనివారం రైతు మొగిలి తన రెండు దుక్కిటెద్దులతో పొలంలో దున్నుతుండగా పొలంలోనే ఉన్న విద్యుత్ స్తంభానికి ఉన్న సపోర్టు స్టే వైరుకు విద్యుత్ సరఫరా కావడంతో రెండు దుక్కిటెద్దులతో పాటు మొగిలికి షాక్ తగిలింది. త్రుటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్న మొగిలి వెంటనే సమీపాన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను బంద్ చేసి మళ్లీ పొలం వద్దకు వచ్చి చూడగా రెండు దుక్కిటెద్దులు మృతి చెంది ఉన్నాయి. సుమారు లక్ష రూపాయల విలువ చేసే దుక్కిటెద్దులు కళ్ల ముందే చనిపోవడంతో మొగిలి, కుటుంబసభ్యులు బోరున విలపించారు. విద్యుత్ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద తీరును పరిశీలించారు. వ్యవసాయ బావికి చెంది న విద్యుత్ వైర్లు వేలాడుతూ స్టే వైరుకు తాకడంతోనే విద్యుత్ సరఫరా అయినట్లు అధికారులు తెలిపారు.



గూడూరు శివారు బందాలగడ్డతండాలో విద్యుదాఘాతంతో మృతి చెందిన దుక్కిటెద్దులు

# అచ్చిరాని ముహూర్తం

## వాయిదాల పర్వంలో మెగా టెక్స్‌టైల్ పార్కు శంకుస్థాపన

### ప్రచారంలో విభిన్న కారణాలు

■ ఆంధ్రజ్యోతి, వరంగల్ రూరల్

వరంగల్ రూరల్ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయతలపెట్టిన మెగా టెక్స్‌టైల్ పార్కుకు ముహూర్తం అచ్చిరావడం లేదు. సంగెం, గీసుగొండ మండలాల సరిహద్దులో ఏర్పాటుకు ఏడాది క్రితం అంకురం పడింది. రెండు మండలాల్లో కలిపి 1200 ఎకరాల భూమి సేకరించారు. ఇందులో 920 ఎకరాల భూమిని గీసుగొండ మండలంలోని శాయంపేట హవేలి, సంగెం మండలంలోని చింతలపల్లి గ్రామల మధ్య సేకరణ చేశారు. మొత్తం 731 మంది పట్టాదారు పాస్‌పుస్తకాలు కలిగిన వ్యక్తులు భూమిని మెగా టెక్స్‌టైల్ పార్కుకు అప్పగించారు. అదనంగా 170 ఎకరాల ప్రభుత్వ స్థలంతో కలిపి 1200 ఎకరాల భూమిని రూ.87.78కోట్ల వ్యయంతో మెగా టెక్స్‌టైల్ పార్కుకు అందుబాటులోకి తీసుకొచ్చారు. భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేసినా డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు(డీపీఆర్) తయారీలో జాప్యం కావడంతో ఇన్నాళ్లూ శంకుస్థాపన వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా టీఎస్ఐఎస్, రాంకీ సంస్థలు డీపీఆర్ తయారు చేసి ప్రభుత్వానికి పంపాయి.

ఉమ్మడి వరంగల్ జిల్లాకు రెండుసార్లు సీఎం పర్యటనకు వచ్చిన సందర్భంలో టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన చేయించడానికి ప్రయత్నాలు చేయగా, ఆ కార్యక్రమం వాయిదా పడింది. తాజాగా ఈ నెల 16వ తేదీని ఖరారు చేస్తూ శుక్రవారం రాత్రి ప్రకటన విడుదల చేశారు. అయితే అనూహ్యంగా తెల్లారేసరికి శంకుస్థాపన కార్యక్రమం వాయిదా పడింది. తిరిగి ఎప్పుడు శంకుస్థాపన చేస్తారనే విషయంపై స్పష్టత ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వ నిధులతో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు అవుతున్నందున జౌళి శాఖ మంత్రి స్మృతిఇరానీ సమయం ఇవ్వకపోవడంవల్ల శంకుస్థాపన వాయిదా పడినట్టు చెబుతున్నా.. రూరల్ జిల్లా కేంద్రం వివాదం కూడా కారణమని ప్రచారం జరుగుతోంది.

రూరల్ జిల్లా ఏర్పడి ఏడాది కావస్తున్నా ఇప్పటి వరకు జిల్లా కేంద్రం ఎక్కడో చెప్పలేని దుస్థితి నెలకొంది. తొలుత గీసుగొండ మండలంలో ఏర్పాటు చేద్దామని ప్రయత్నం చేయగా, మిగిలిన ప్రాంతాల నుంచి నిరసనలు రావడంతో వెనక్కి తగ్గారు. తాజాగా ఆజంజాహి మిల్లు స్థలంలో ఏర్పాటు చేయాలని యోచిస్తున్నా, బహిరంగంగా బయటకు చెప్పలేని పరిస్థితి ఉంది. ఒకవేళ అర్బన్ జిల్లాలోని కొంత భాగాన్ని రూరల్ జిల్లాలో విలీనం చేయాలని చూసినా అదీ బయటకు చెప్పే పరిస్థితి నేతలకు లేకుండా పోయింది. తూర్పు నియోజకవర్గంను రూరల్‌లో కలుపుతూ ప్రకటన జారీ చేస్తే మరోసారి రచ్చ ఖాయమంటూ ఒక వర్గం నేతలు హెచ్చరికలు జారీ చేస్తుండడంతో తుది నిర్ణయం ప్రకటించడం లేదు. ఈ తరుణంలో వరంగల్ రూరల్ జిల్లా పర్యటనకు రావడం ద్వారా లేనిపోని సమస్యను తెచ్చుకోవడమేనని సలహా ఇవ్వడంతోనే సీఎం పర్యటన రద్దు అయినట్టు తెలుస్తోంది. అయితే టీఆర్ఎస్ వర్గాలు మాత్రం మరోలా చెబుతున్నాయి. సీఎం పర్యటన విషయాన్ని జిల్లాకు చెందిన ఓ నేత పత్రికలకు విడుదల చేయడం రుచించకపోవడంతో మరో వర్గం సీఎం తన పర్యటనను రద్దు చేసుకునేలా చేశారని తెలుస్తోంది.

### వాయిదా పడిన సీఎం పర్యటన

**సంగెం :** మెగా టెక్స్‌టైల్ పార్కు శంకుస్థాపన నిమిత్తం ఈ నెల 16వ తేదీన జరగాల్సిన సీఎం కేసీఆర్ పర్యటన వాయిదా పడింది. వరంగల్ రూరల్ జిల్లాలోని సంగెం, గీసుగొండ మండలాల పరిధిలో ఏర్పాటు చేయతలపెట్టిన టెక్స్‌టైల్ పార్కుకు ఈ నెల 16న సీఎం శంకుస్థాపన చేస్తారని టీఆర్ఎస్ నేతలు ప్రకటించిన విషయం విదితమే. సీఎం పర్యటన ఉంటుందని శుక్రవారం రాష్ట్ర రాజధాని నుంచి సమాచారం అందడంతో జిల్లా యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. అయితే పర్యటన వాయిదా పడినట్లు శనివారం మధ్యాహ్నం తెలిసింది. చింతలపల్లి, శాయంపేట హవేలి పరిధిలో 1200 ఎకరాల్లో సుమారు రూ.1150 కోట్లతో టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేస్తున్న విషయం విదితమే.

## ఎస్సారెస్పీ కాల్వల పునరుద్ధరణకు రూ.58కోట్లు : ఎమ్మెల్యే రెడ్యానాయక్

**కురవి(మహబూబాబాద్ జిల్లా) :** జిల్లాలోని డోర్నకల్ నియోజకవర్గంలో ఎస్సారెస్పీ కాల్వల పునరుద్ధరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.58 కోట్ల నిధులు మంజూరు చేసిందని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్.రెడ్యానాయక్ తెలిపారు. కురవి మండలం సీరోలు గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 8న నిధుల విడుదలకు సంబంధించి ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. ఎస్సారెస్పీ కాల్వల పునరుద్ధరణతో రైతులకు పండుగ రోజులు రాబోతున్నాయని పేర్కొన్నారు. త్వరలోనే టెండర్లు పూర్తవుతాయని, భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుతో పనులకు శంకుస్థాపన చేయిస్తామని తెలిపారు. మహబూబాబాద్ నియోజకవర్గంతో కలిపి మొత్తంగా రూ.83కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు. నియోజకవర్గంలో ఎస్సారెస్పీ కాల్వలకు 21 చోట్ల ఓటీలు, కురవి లింగ్యాతండా వద్ద ఎస్సారెస్పీ కాల్వపై బ్రిడ్జి, అవసరమైన చోట సిమెంట్ లైనింగ్ పనులు చేపడుతారని రెడ్యానాయక్ తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకుడు వెడవెల్లి రాజవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ కొణతం కవిత, వైస్ ఎంపీపీ పెద్ది వెంకన్న, టీఆర్ఎస్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, ఎర్రంరెడ్డి సుధాకర్‌రెడ్డి, కొణతం విజయ్, ప్రతాపని భిక్షమయ్య, మక్కల వెంకన్న, జలగం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## హరితమిత్ర అవార్డుకు రవీందర్‌రావు ఎంపిక



**ఐనవోలు(వరంగల్ అర్బన్ జిల్లా) :** ఐనవోలు మండలకేంద్రానికి చెందిన వర్ధన్నపేట ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు హరితమిత్ర అవార్డుకు ఎంపికయ్యారు. పంద్రాగస్టును పురస్కరించుకుని ఈ నెల 15న ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకోనున్నారు. హరితహారం కార్యక్రమంలో రవీందర్‌రావు తొలి నుంచి చురుగ్గా పాల్గొంటున్నాడు. వర్ధన్నపేట మండలం నుంచి ఐనవోలు మండలంలో విలీనమైన 9 గ్రామాల్లో రెండు సంవత్సరాల నుంచి వేలాది మొక్కలను నాటించారు. స్థానిక నర్సరీల్లో లభించే మొక్కలే కాకుండా అటవీశాఖ, కుడా అధికారుల సహాయంతో మర్రి, రావి, వివిధ రకాల మొక్కలను తెప్పించి నాటించారు. అలాగే మండలకేంద్రంలోని పలు కాలనీల్లో నీడనిచ్చే మొక్కలతో పాటు పండ్ల మొక్కలు సంరక్షణ నడుమ పెరుగుతున్నాయి.

## డీఎస్పీ గారి వాహనానికి నెంబర్ ఏదీ?




ఏ వాహనమైన నెంబర్ లేకుండా రోడ్డెక్క కూడదని రవాణా శాఖ నిబంధనలు చెబుతున్నాయి. అలాతిరిగే వాహనాలకు రవాణా అధికారులతో పాటు పోలీసులు కూడా జరిమానా విధించడం సాధారణం. మరి పోలీసు అధికారి వాహనానికే నెంబర్ లేకపోతే..? అడిగే వారుండరా..? శనివారం మహబూబాబాద్ జిల్లా పరిధిలోని చిన్నగూడూరు మండల కేంద్రంలో తొర్రూరు డీఎస్పీ వాహనం నెంబర్ లేకుండా కనిపించింది. వాహనం నిన్ననో, మొన్ననో కొనుగోలు చేసింది కాదు, 2016లో షోరూం నుంచి బయటకు వచ్చిందని చెబుతున్నారు. 'మరి ఇంతవరకు నెంబర్ ఎందుకు తీసుకోలేదో..' అని పలువురు చర్చించుకోవడం కనిపించింది. నిబంధనలు అమలు చేయించడం కాదు, సొంతంగా పాటించాలి కదా.. అని వ్యాఖ్యానించడం కనిపించింది.

– చిన్నగూడూరు(మహబూబాబాద్ జిల్లా)

## పేదరికంలో పుట్టడమే అదృష్టంగా భావించాలి

### ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్



మాట్లాడుతున్న యండమూరి

**నిట్ క్యాంపస్(కాజీపేట) :** పేదరికంలో పుట్టడాన్ని ఓ అదృష్టంగా భావించి ఆత్మస్థైర్యంతో ముందుకెళితే అన్నీ సాధ్యమేనని ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. కాజీపేట నిట్ క్యాంపస్ ఆడిటోరియంలో ఇంపాక్టు ఆధ్వర్యంలో శనివారం జరిగిన వ్యక్తిత్వ వికాసం శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యంగా యువత బాడీలాంగ్వేజ్ సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. జీవితంలో అత్యున్నత స్థాయిలో ఎదిగిన వారంతా ఎక్కువగా పేదరికం నుంచి వచ్చిన వారే తెలిపారు. విజయానికి ఎన్నడూ దగ్గరి తోవ ఉండదన్నారు. అన్ని పరిస్థితులను ఎదుర్కొనే సత్తా అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఫౌండర్ గంపా నాగేశ్వర్‌రావు, సంస్థ సభ్యులు వేణుభగవాన్, డాక్టర్ రత్నాకర్, శృతి, సత్యవాణి, ప్రసాద్, పృథ్వీరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్

## 'బీసీ పాలసీపై అన్ని పార్టీలు స్పందించాలి'

**వడ్డెపల్లి(హన్మకొండ) :** బీసీ పాలసీపై అన్ని రాజకీయ పార్టీలు స్పందించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ అన్నారు. హన్మకొండ ఫాతిమానగర్‌లోని ఒక ప్రైవేట్ హోటల్‌లో శనివారం బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని 60 కోట్ల మంది బీసీల ఆకాంక్షలను అన్ని రాజకీయ పార్టీలు గుర్తించి తమ విధాన ప్రకటనను ప్రకటించాలన్నారు. లేని పక్షంలో బీసీ వ్యతిరేక పార్టీలను గుర్తించి 2019 ఎన్నికలలో ఓడిస్తామని తెలిపారు. చట్టసభల్లో బీసీలకు 50శాతం రాజకీయ రిజర్వేషన్లు, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, జాతీయ బీసీ కమిషన్‌కు రాజ్యాంగ బద్ధత కల్పించాలనే ప్రధాన డిమాండ్లతో ఈ నెల 6, 7, 8, 9 తేదీల్లో ఢిల్లీలో వందలాది మంది బీసీలతో నిర్వహించిన ఉద్యమంతో కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చిందన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు బైరి రవికృష్ణ, దాడి మల్లయ్య, విక్రమ్‌గౌడ్, పులుకచర్ల శ్రీనివాస్, బొనగాని యాదగిరి, సతీష్‌కుమార్, డ్యాగల శ్రీనివాస్, నాగపూరి సురేష్ పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామాల అభివృద్ధికి కృషి

### మండల ప్రత్యేకాధికారి సంతోష్

### కన్నూరులో నిట్ ప్రొఫెసర్ల పర్యటన



మురికికాల్వను పరిశీలిస్తున్న ప్రొఫెసర్లు

**కమలాపూర్ (వరంగల్ అర్బన్ జిల్లా) :** గ్రామాల్లోని వ్యర్థ పదార్థాలు, చెత్తాచెదారం, మురికినీటిని శుద్ధి చేయడం కోసం రాష్ట్రంలోనే తొలి పైలెట్ ప్రాజెక్టుగా కమలాపూర్ మండలంలోని ఐదు గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని మండల ప్రత్యేకాధికారి యు.సంతోష్ తెలిపారు.మండలంలోని కన్నూరు గ్రామంలో శనివారం వరంగల్ ఎన్ఐటీ ప్రొఫెసర్లు పర్యటించారు. ఈసందర్భంగా మండల ప్రత్యేకాధికారి మట్లాడుతూ మర్రిపల్లిగూడెం, వంగపల్లి, కానిపర్తి, కమలాపూర్, కన్నూరు గ్రామాలను ఎన్ఐటీ దత్తత తీసుకుందని తెలిపారు. ప్రొఫెసర్లు సాంకేతిక పరిజ్ఞానంతో ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ విధానం కర్ణాటక రాష్ట్రంలో ఉందని చెప్పారు. కలెక్టర్ సూచనల మేరకు ఐదు గ్రామాలను నిట్ విద్యాసంస్థ దత్తత తీసుకుందన్నారు. అందులో భాగంగానే గ్రామాల్లో వ్యర్థాలను శుద్ధి చేసే కార్యక్రమం చేపట్టనున్నామని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టుకు కన్నూరు అనుకూలంగా ఉందని చెప్పారు. ప్రాజెక్టు అమలు కోసం ప్రణాళికలను రూపొందిస్తామన్నారు. గ్రామంలో పర్యటించి మురుగునీటి నిల్వలను గుర్తించామని తెలిపారు. ఉన్నత భారత అభియాన్‌లో భాగంగా ఉన్నత విద్యాసంస్థలు గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించడం కోసం కొన్ని గ్రామాలను దత్తత తీసుకోవాలని, అందులో భాగంగా కలెక్టర్ సూచన మేరకు వరంగల్ నిట్ సంస్థ ఐదు గ్రామాలను దత్తత తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత భారత్ అభియాన్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వి.రమణమూర్తి, కమిటీ సభ్యులు ప్రొఫెసర్ కె.వెంకటేశ్వర్‌రావు, నిట్ రీసెర్చ్ స్కాలర్ బెల్లా, ఏపీవో రమేష్, సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ సదానందం, కార్యదర్శులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ పనులను వేగవంతం చేయాలి

● రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ చిత్రా రామచంద్రన్ ● బ్యారేజీని సందర్శించి పనుల పర్యవేక్షణ



మేడిగడ్డ బ్యారేజీ పనులను పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ చిత్రా రామచంద్రన్

**మహదేవపూర్ (జయశంకర్ జిల్లా) :** ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మహదేవపూర్ మండలంలో నిర్మిస్తున్న మేడిగడ్డ బ్యారేజీ పనులను రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, హౌసింగ్ బోర్డు వైస్‌చైర్‌పర్సన్ చిత్రా రామచంద్రన్ శనివారం సందర్శించారు. బ్యారేజీ పనుల వివరాలను ఈఈ ఓంకార్‌సింగ్‌ను అడిగి తెలుసుకున్నారు. బ్యారేజీ డిజైన్ మ్యాప్‌లను పరిశీలించి భూసేకరణ వివరాలను తెలుసుకున్నారు. సాధ్యమైనంత త్వరగా భూసేకరణ పూర్తిచేసి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిరంతరం పర్యవేక్షిస్తున్నందున పనులను వేగవంతం చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారులకు తెలపాలని ఆమె సూచించారు. అలాగే మహదేవపూర్ మండలకేంద్రంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను చిత్రా రామచంద్రన్ సందర్శించారు. లబ్ధిదారులైన మహిళలు మంగళ హారతులతో ఆమెకు స్వాగతం పలికారు. ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి త్వరగాపనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఆమెను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అమయ్‌కుమార్, హౌసింగ్ సీఈ సత్యమూర్తి, పీఆర్ ఈఈ మధునయ్య, డీఈ సాయిలు, ఏఈ అశోక్, తహసీల్దార్ సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### కాళేశ్వరంలో పూజలు..

మండలంలోని కాళేశ్వరముక్తీశ్వర స్వామి ఆలయంలో చిత్రా రామచంద్రన్ శనివారం పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఆమెకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో పూజలుచేయగా ఈవో శ్రీనివాస్ పట్టువస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సీఈ సత్యమూర్తి, ఎస్ఈ మాణిక్‌రెడ్డి, తహసీల్దార్ సాంబమూర్తి, మాజీ ధర్మకర్త అశోక్, అర్చకులు పాల్గొన్నారు.

## తూప్రాన్‌లో మానుకోట జేఏసీ నేత అరెస్టు



నేతలను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

**మహబూబాబాద్ టౌన్:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జేఏసీ తలపెట్టిన అమరుల స్ఫూర్తియాత్ర సందర్భంగా నిర్వహించే బహిరంగ సభకు తరలివెళ్తున్న మానుకోట జేఏసీ కోకన్వీనర్, తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లి సుధాకర్‌ను మెదక్ జిల్లా తూప్రాన్‌లో పోలీసులు శనివారం అరెస్టు చేశారు. సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి కోసం జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో నిజామాబాద్ జిల్లా కామారెడ్డి పరిధిలోని బిక్కునూర్‌లో నిర్వహించిన 4వ విడత అమరుల స్ఫూర్తియాత్రలో పాల్గొనేందుకు సుధాకర్ తరలివెళ్లారు. అయితే యాత్ర ప్రారంభమయ్యాక పోలీసులు అడ్డుకున్న విషయం విదితమే. అక్కడి నుంచి జేఏసీ నేతలు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. కోదండరాం నేతృత్వంలో హైదరాబాద్ నుంచి శనివారం నిజామాబాద్ బహిరంగసభకు వాహనాల్లో వెళ్తుండగా మెదక్ జిల్లా తూప్రాన్‌లో మానుకోట జేఏసీ నేత సుధాకర్‌ను అరెస్టు చేసి పాపన్నపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్న జేఏసీ నేతలను ప్రభుత్వం అరెస్టు చేయడం హేయమైన చర్య అని సుధాకర్ అన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, ప్రజా హక్కుల సాధన కోసం ఉవ్వెత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

# స్వైన్‌ఫ్లూతో గొల్లపల్లె బాలుడి మృతి



ఆస్పత్రిలో రిషి మృతదేహం

**నల్లబెల్లి(వరంగల్ రూరల్ జిల్లా) :** నల్లబెల్లి మండలం గుండ్లపాడ్ గ్రామపంచాయతీ శివారు గొల్లపల్లెకు చెందిన నాలుగేళ్ల బాలుడు స్వైన్‌ఫ్లూ వ్యాధితో శనివారం మృతి చెందాడు. కుటుంబసభ్యుల వివరాల ప్రకారం... గొల్లపల్లెకు చెందిన బోయిన సరిత - కుమారస్వామి దంపతుల కుమారుడు రిషి(4) మండలంలోని మేడపల్లి గ్రామంలోగల అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటూ స్థానిక ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నాడు. రిషికి గత నెల మొదటి వారంలో జ్వరంరాగా తల్లిదండ్రులు హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యుల సూచన మేరకు గత నెల 10వ తేదీన హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షలు జరిపి స్వైన్‌ఫ్లూగా నిర్ధారించారు. అప్పటి నుంచి అదే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రిషి శనివారం మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. ఇదిలావుండగా బాలుడు రిషి స్వైన్‌ఫ్లూ వ్యాధితో మృతి చెందడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

# ఇద్దరు గిరిజన బాలికల అదృశ్యం

తీజ్ పందిరి వద్ద నిద్రిస్తామని బయటకు వెళ్లి తిరిగిరాని వైనం

కురవి పోలీస్‌స్టేషన్‌లో తల్లిదండ్రుల ఫిర్యాదు



దారావత్ అనిత భూక్య రేణుక

**కురవి(మహబూబాబాద్ జిల్లా):** గిరిజన యువతుల ఆరాధ్య పండుగ తీజ్‌పందిరి వద్ద నిద్రిస్తామని బుధవారం రాత్రి వెళ్లిన ఇద్దరు బాలికలు అదృశ్యమయ్యారు. మూడురోజులుగా బాలికలఆచూకీ లభించకపోవడంతో తల్లిదండ్రులు కురవి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కురవి ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం... నేరడ శివారు చిమ్లాతండాకు చెందిన దారావత్ అనిత, భూక్య రేణుక గత ఐదు రోజులుగా తండాలోని తీజ్ ఉత్సవాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. తీజ్ పందిరి వద్ద గిరిజన యువతులు వంతుల వారీగా నిద్రించడం ఆచారం. బుధవారం రాత్రి తీజ్ పందిరి వద్ద నిద్రిస్తామని ఇంట్లో చెప్పి బాలికలు బయటకు వెళ్లారు. 10 సంవత్సరాల లోపు పిల్లలే కావడంతో తల్లిదండ్రులు అడ్డుచెప్పలేదు. ఆరాత్రి అందరితో కలిసి నృత్యాలు చేసిన బాలికలు గురువారం తెల్లవారుజాము నుంచి కనిపించలేదు. దీంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు దారావత్ కిషన్-సాంపు, భూక్య నర్సింహ-జ్యోతి గురు, శుక్రవారాల్లో బంధువులు, తెలిసిన వారి ఇళ్లలో వెదికారు. ఆచూకీ లభించకపోవడంతోశనివారం మధ్యాహ్నం కురవి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 3, 4 తరగతుల వరకు చదివిన బాలికలు ఆపై ఇంటి వద్దే ఉంటున్నారు. కాగా, బాలికల ఆచూకీ కోసం గాలిస్తున్నామని, త్వరలోనే పట్టుకుంటామని ఎస్సై అశోక్ పేర్కొన్నారు.



సలీమా చేపట్టిన సైకిల్ యాత్రను ప్రారంభిస్తున్న జేసీ దామోదర్‌రెడ్డి

# 'నేనుసైతం' హరితయాత్ర ప్రారంభం

16 మండలాల్లో పర్యటించనున్న సంస్థ కార్యదర్శి సలీమా

**మహబూబాబాద్ టౌన్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరుతూ నేనుసైతం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి మహ్మద్ సలీమా హరితయాత్ర(సైకిల్‌యాత్ర) చేపట్టారు. జిల్లాలోని 16 మండలాల్లో సైకిల్‌పై పర్యటిస్తూ హరితహారం ఆవశ్యకతను వివరించే కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించేందుకు యాత్ర నిర్వహిస్తున్నారు. జిల్లాకేంద్రంలో జేసీ దామోదర్‌రెడ్డి శనివారం పచ్చజెండా ఊపి యాత్రను ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలంగామార్చగలిగే బృహత్తర కార్యక్రమం హరితహారమన్నారు. దీని విజయవంతం కోసం పరితపిస్తున్న నేనుసైతం స్వచ్ఛంద సంస్థ బాధ్యులను జేసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ డోలి లింగుబాబు, నేనుసైతం వ్యవస్థాపకుడు మహ్మద్ సుబానీ, లయన్స్ క్లబ్ బాధ్యులు పర్కాల శ్రీనివాసరెడ్డి, బవిరిశెట్టి నాగేశ్వర్‌రావు, అనుమాల వెంకటేశ్వర్లు, శంతన్ రామరాజు, తూము వెంకన్న, ఆరిపాక రాజేష్, చిట్టిబాబు, సమీర్ పాల్గొన్నారు.

# కేసముద్రంలో 18 నుంచి 'ఈ-నామ్' అమలు

లైసెన్స్ విధానంలో సమూల మార్పులు

ప్రచార పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరణ



ఈ-నామ్‌పై ప్రచార పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కార్యదర్శి, రైతు, వ్యాపార ప్రతినిధులు

**కేసముద్రం (మహబూబాబాద్ జిల్లా) :** కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో ఈ నెల 18నుంచి ఎలక్ట్రానిక్ నేషనల్అగ్రికల్చర్ మార్కెట్(ఈ-నామ్) విధానంలో కొనుగోళ్లు చేయనున్నట్లు మార్కెట్ కార్యదర్శి అంజిత్‌రావు తెలిపారు. ఈ-నామ్ విధానంపైఅవగాహన, రైతులకు సూచనలతో కూడిన ప్రచార పోస్టర్, కరపత్రాన్ని మార్కెట్‌లో పాలక మండలి, రైతు, వ్యాపార ప్రతినిధులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యదర్శి అంజిత్‌రావు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఆన్‌లైన్ విధానం ద్వారా ఇతర ప్రాంతాల్లో ఉన్న వ్యాపారులు ఈ-వేలంలో పాల్గొనడంతో ఇక్కడి రైతుల సరుకులకు అధిక ధరలు వస్తాయని తెలిపారు. రైతులు సరుకులను ఉదయం 8 గంటలకే మార్కెట్‌కు తీసుకువచ్చి గేట్ వద్దనే ఎంట్రీటోకెన్ తీసుకోవాలన్నారు. అలాగే నాణ్యతా ప్రమాణాల ప్రకారం రాశులుగా పోసుకోవాలని సూచించారు. 9 గంటలకే వేలం పాటలు ప్రారంభమవుతాయని చెప్పారు. బ్యాంకు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్ ప్రతులు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. సరుకులు అమ్మిన 24 గంటల లోపు రైతు ఖాతాలో డబ్బులను చెక్కు లేదా ఆర్‌టీజీఎస్ ద్వారా జమ చేస్తారని ఆయన తెలిపారు.

### లైసెన్సింగ్‌లో సమూల మార్పులు..

మార్కెట్‌లో వ్యాపారుల లైసెన్సుల జారీ విధానంలో సమూలమార్పులను రాష్ట్ర మార్కెటింగ్ శాఖ చేసిందని కార్యదర్శి అంజిత్‌రావు తెలిపారు. కేసముద్రం మార్కెట్‌లో ఇటీవల ఓ వ్యాపారి ఉడాయించిన ఉదంతంతో రాష్ట్రంలోని అన్ని మార్కెట్ల లైసెన్సింగ్ విధానాన్ని మార్చారని, ఈ మేరకు 'వర్క్‌షాప్ కం ట్రైనింగ్ ఆన్ డ్రాఫ్ట్ మార్కెటింగ్ రూల్స్-2017' పేరుతో ఈ నెల 10న మార్కెటింగ్ శాఖ నూతన నిబంధనలను జారీ చేసిందని చెప్పారు. ఇక నుంచి వ్యాపార లైసెన్సును డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్(డీఎం) వద్ద నుంచే పొందాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్న లైసెన్సులన్నీ ఆరు నెలల్లో డీఎం నుంచి అనుమతి తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు, వ్యాపార ప్రతినిధులు, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బి.భరత్‌కుమార్‌రెడ్డి, సిహెచ్.వసంతరావు, ఎస్.జనార్ధన్, కొమ్మాల్‌రెడ్డి,ప్రభాకర్, కృష్ణ పాల్గొన్నారు.

## 'స్వీపర్లు, నైట్‌వాచ్‌మెన్‌ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి'

**డోర్నకల్ :** ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లు, నైట్‌వాచ్‌మెన్‌ల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డోర్నకల్‌లో శనివారం స్వీపర్లు, నైట్ వాచ్‌మెన్‌ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల వాచ్‌మెన్‌ల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా జంపాల ధనుంజయ, సభ్యులుగా రేణుక, పూర్ణ, అనిత, ఉమ, సత్యం ఎన్నికయ్యారు. వెంకటేశ్వర్లు, నాగరాజు,పాల్గొన్నారు.

## పబ్లిక్ వాయిస్..

### ఆర్వోబీపై లైట్లు ఏర్పాటు చేయాలి



మారగాని రాము, స్టేషన్ కేసముద్రం

స్టేషన్ కేసముద్రంలో నిర్మించిన ఆర్వోబీపై లైట్లు వెలగడంలేదు. ఆర్వోబీపై ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ లైట్లు కొన్ని నెలలు మాత్రమే వెలిగాయి. ఆతర్వాత అవి వెలగక అంధకారం అలముకొంది. నిత్యం వాహనాల రద్దీతో ఉండే ఆర్వోబీపై లైట్లు లేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్వోబీపై చిన్న చిన్నగుంతలు ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. లైట్లు వెలగకపోవడంతో ఆర్వోబీ పక్కనున్న ఎన్టీఆర్‌కాలనీ, ఎర్రగడ్డకాలనీ, ఆదర్శనగర్‌ల దారి చీకటిమయంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి లైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలి.

-కేసముద్రం

## హలో.. హలో..

### కేసముద్రం మండల అధికారుల ఫోన్ నెంబర్లు

యోగీశ్వర్‌రావు,తహసీల్దార్: 7995074780
పి.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై: 9440904646
అరుణాదేవి, ఎంపీడీవో: 9652473774
అపర్ణ, ఈవోపీఆర్డీ: 9704922515
పెద్ది వాసుదేవరెడ్డి, ఏవో: 7288894751
బి.నర్సింహారావు, ఎంఈవో: 9885159906
శ్రీనివాస్, ఈజీఎస్ ఏపీవో: 7095513699
సృజన, కేసముద్రం పీహెచ్‌సీ డాక్టర్: 9849587675
తేజస్విని, ఇనుగుర్తి పీహెచ్‌సీ డాక్టర్: 9553967854
అశోక్, మార్కెట్‌కార్యదర్శి: 7330733495
అశోక్, పశువైద్యాధికారి: 8790997781
రాజీర్, ఏపీఎం, ఐకేపీ : 8008200903

- కేసముద్రం

## ఆస్పత్రి సమాచారం

మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ భీమ్‌సాగర్, ఆర్‌ఎంవో డాక్టర్ జగదీశ్వర్‌లు అందుబాటులో ఉంటారు. వైద్యులు చంద్రశేఖర్, సురేందర్, మదుసూదన్‌రావు, సత్యనారాయణ, ప్రవీణ్‌రెడ్డి, సాయిబాబా, బాలునాయక్ మానునాయక్, రాజ్‌కుమార్, చాపల అన్నపూర్ణరెడ్డి, వినీల్‌రెడ్డి, ఈ.వెంకటేశ్వర్లు, వైదేహి, శిరీష్ కుమార్‌లు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఓపీలో విధులు నిర్వహిస్తారు. గైనకాలజీ విభాగంలో డాక్టర్లు ఆశాదేవి, మాలతి, వీరన్న, పూర్ణిమ, ప్రత్యేక నవజాతశిశువు కేంద్రంలో ప్రమోద్‌రెడ్డి, స్రవంతి, భవానిచక్రవర్తి, రేఖలు వైద్య సేవలందిస్తారు. **ఆదివారం** ఓపీ విభాగంలో డాక్టర్ శిరీష్, గైనకాలజిస్టు విభాగంలో కవిత అందుబాటులో ఉంటారు.

-మహబూబాబాద్ రూరల్

# వీరు మారరా..?!

● అస్తవ్యస్తంగా గార్ల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల నిర్వహణ
● పర్యవేక్షణ లోపంతో స్థానికంగా ఉండని సిబ్బంది
● ఇష్టారాజ్యంగా విధులు ● మూడు నెలల్లో ముగ్గురి సస్పెన్షన్..
● అయినా మారని తీరు ● శనివారం ఒకే ఒక్క ఎస్జీటీ హాజరు



గార్లలోని గిరిజన బాలికల ఆశ్రమ వసతి గృహం

**గార్ల:** ఏజెన్సీలో బాలికల విద్యను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన గార్ల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పర్యవేక్షణ కొరవడి పాలన అస్తవ్యవస్తంగా మారుతోంది. స్థానికంగా నివాసం ఉండాల్సిన ఉపాధ్యాయులు రాకపోకలు సాగిస్తు నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. గడిచిన మూడు నెలల వ్యవధిలో ముగ్గురు సస్పెన్షన్లకు గురైనా వీరి పనితీరులో మార్పు రావడం లేదని పలువురు వాపోతున్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆశ్రమ పాఠశాలలో సుమారు 500 మందికి పైగా విద్యార్థినులు విద్యను అభ్యసిస్తుండగా 30 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. హాస్టల్ ఆవరణలోని క్వార్టర్స్‌లో ని వాసం ఉండాల్సి ఉండగా ఒకరిద్దరు మినహా మిగత వారందరు అప్ అండ్ డౌన్ చేస్తూ ఏజెన్సీ అలవెన్సులు పొందుతున్నారు. శనివారం హాస్టల్‌లో ఒకే ఒక్క ఎస్జీటీ ఉపాధ్యాయుడు తప్ప మి గతా ఉపాధ్యాయులు ఎవ్వరు లేరు. హెచ్‌ఎం, ఇన్‌చార్జి వార్డెన్ సెలవు పెట్టడంతో ఎస్జీటీ ఉపాధ్యాయుడే డ్యూటీలో ఉన్నాడు. 500 మందికి 168 మంది మాత్రమే హాజరయ్యారు. హాస్టల్‌లో పర్యవేక్షణ కరువై పా ఠశాలలో పాలన గాడి తప్పిందని గిరిజన సంఘాల నాయకులు ఆ రోపిస్తున్నారు. ఏప్రిల్‌లో 30 కేజీల బియ్యం అక్రమంగా తరలించారనే ఆరోపణలపై అప్పటి హెచ్‌ఎం దేవాసింగ్, వార్డెన్ దనలక్ష్మీలను సస్పెన్షన్‌కు గురయ్యారు. అనంతరం జూన్ నెలలో ఇదే హాస్టల్ నుంచి 5. 50 క్వింటాల బియ్యం అక్రమంగా తరలిస్తు పట్టుబడటంతో విచారణ జరిపిన డీటీడీవో జూలైలో వార్డున్ రోజాపై సస్పెన్షన్ వేటు వేశారు.

ప్రస్తుతం మరో ఇద్దరు సీనియర్లకు హెచ్‌ఎం, ఇన్‌చార్జి వార్డెన్‌గా బా ధ్యతలు అప్పగించారు. నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాల్సిన వీరు ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పా ఠశాల పనితీరును గాడిలో పెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్రంలో నియంతృత్వ పాలన

**గార్ల:** రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగుతోందని కాంగ్రెస్ పార్టీ ఇల్లందు ఏ బ్లాక్ అధ్యక్షుడు జర్పుల బీముడునాయక్ అన్నారు. గార్లలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే ప్రతిపక్షాలపై నోటికొచ్చినట్లు మాట్లాడుతున్న సీఎం కేసీఆర్ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన మామీలను తుంగలో తొక్కి ఆచరణ సాధ్యం కాని మాటలతో గారడి చేస్తున్నారని దుయ్యబట్టారు. సమావేశంలో రాధకృష్ణ, రావూరి వెంకట్రామయ్య, రామకృష్ణారావు, అన్వర్, బిక్కు, జీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్‌కు పితృ వియోగం

**కొత్తగూడ :** టీఆర్‌ఎస్ మండల నాయకుడు, పొగుళ్ళపల్లి ఉపసర్పంచ్ నక్క సాంబయ్య తండ్రి నక్క ముత్తయ్య(80) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టీఆర్‌ఎస్ కొత్తగూడ, గంగారం మండలాల అధ్యక్షులు కొట్టెం బుచ్చయ్య, కొనకంచి నాగమల్లేశ్వరరావు, మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## సర్వాయి పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలి

### గోపా జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

**బయ్యారం :** సర్థార్ సర్వాయి పాపన్న జయింతి ఉత్సవా లను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని గాపా జిల్లా అధ్యక్షుడు బిక్కి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పాపన్న జయంతిని పురస్కరించుకొని శనివారం బయ్యారంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న చిత్రపటానికి పూలమాలలేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడల సంక్షేమంపై పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. రాజ్యాధికారం కోసం గౌడలందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీలో నివసిస్తున్న గౌడలను ఎస్టీలుగా గుర్తింస్తూ ధ్రువీకరణ పత్రాలు అందజేయాలన్నారు. రూ.5వేల కోట్లతో సంక్షేమ ని. దిని ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, మల్లయ్య, వెంకన్న, సారయ్య, శ్రీనివాస్, రవి, రమేష్, ఉపేందర్, ప్రవీణ్, వెంకన్న, కొమరయ్య పాల్గొన్నారు.




సర్వాయి పాపన్న చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

## వైభవంగా విఘ్నేశ్వరస్వామి కల్యాణం

**డోర్నకల్ :** డోర్నకల్ విఘ్నేశ్వరస్వామి ధ్యాన మందిరంలో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శనివారం శ్రీసిద్దిబుద్ది సమేత విఘ్నేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. కల్యాణ పీటలపై కూర్చున్న దంపతులు స్వామి, అమ్మవార్లకు నూతన వస్త్రాలు తీసుకురావడంతో పురోహితులకు విగ్రహాలకు ఆలంకరించి వైభవంగా కల్యాణాన్ని నిర్వహించారు. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తుల ఊరెగింపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధ్యానమందిర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



బుద్దిసిద్ది సమేత విఘ్నేశ్వరస్వామి వివాహాన్ని నిర్వహిస్తున్న పురోహితులు

## మద్దివంచ హైస్కూల్‌కు రాష్ట్ర స్థాయి హరితమిత్ర అవార్డు

**గార్ల:** హరితహారంలో భాగంగా మండలంలోని మద్దివంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రాష్ట్ర స్థాయి హరితమిత్ర అవార్డు దక్కింది. హరితహారం మొదటి, రెండో విడతల్లో పాఠశాల ఆవరణలో మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకొని పాఠశాలను ఒక గార్డెన్‌గా తయారు చేశారు. ఉపాధ్యాయులు గ్రామస్థుల సహకారంతో పాఠశాలను నందనవనంలా మార్చారు. ఇటీవల హరితహారం సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రీతీమీనా మద్దివంచను సందర్శించి పాఠశాల ఆవరణాన్ని పరిశీలించారు. కాంపౌండ్ కూడలేని పాఠశాలలో మొక్కల పెంపకాన్ని చూచి ముగ్ధురాలయ్యారు.

ఈ మేరకు మద్దివంచ జడ్పీహైస్కూల్‌ను రాష్ట్ర స్థాయి హరితమిత్ర అవార్డుకు కలెక్టర్ ఎంపిక చేశారు. హైద్రాబాద్ గోల్కొండ కోటలో జరిగే ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఈ అవార్డును ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా అందుకోనున్నారు.

## కార్మికుల హక్కులు కాలరాస్తున్న కేంద్రం

**బయ్యారం :** కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాసేలా కేంద్రం వ్యవహరిస్తోందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కుంట ఉపేందర్ ఆరోపించారు. శనివారం బయ్యారంలో ఆ సంఘం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా మారిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీని అమలుపరుస్తూ పేదవాడిపై మరింత భారం మోపుతున్నాయన్నారు. రాష్ట్రపునర్విభజన చట్టంలో పొందుపర్చిన విధంగా బయ్యారంలో వెంటనే ప్రభుత్వ రంగ స్టీల్ పరిశ్రమ నెలకొల్పాలన్నారు. కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారంపై ఈ నెల 16,17 తేదీల్లో జిల్లా కేంద్రంలో జరిగే సీఐటీయూ జిల్లా ప్రథమ మహాసభలో అన్ని వర్గాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో మధు, వెంకన్న, యాదగిరి, అప్పయ్య పాల్గొన్నారు.

## పాఖాల చెక్‌డ్యాం ఎత్తుపెంచాలి

**గార్ల:** గార్ల పాఖాల చెక్‌డ్యాం ఎత్తు పెంచాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో శనివారం గార్లలో రాస్తారోకో నిర్వహించారు. చెక్‌డ్యాం వద్ద ఆ పార్టీ కార్యకర్తలు కొద్ది సేపు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా నాయకుడు కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ కొద్దిపాటి వర్షానికే పాఖాల ఏరు పొంగిపొర్లుతూ రాకపోకలకు అంతరాయం కల్గుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాంపు రం, మద్దివంచ, కొత్తతండ గ్రామాలకు వెళ్లేందుకు చెక్‌డ్యాం ఒక్కటే మార్గమని, ఎత్తు తక్కువగా ఉండటంతో కొద్దిపాటి వరదలకే అంతరాయం కల్గుతోందన్నారు. చెక్‌డ్యాం ఎత్తుపెంచి రాకపోకలకు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వెంకన్న, కృష్ణమూర్తి, కోటి, ప్రసాద్, క్రాంతి, సంతోష్, పాల్గొన్నారు.

## కాటినాగారంలో గుట్కా ప్యాకెట్ల స్వాధీనం

**గంగారం :** మండలంలోని పలు గ్రామాల్లో శనివారం కిరాణా దుకాణాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. కాటినాగారంలోని మేడిశెట్టి కృష్ణమోహన్‌కు చెందిన దుకాణంలో అక్రమంగా విక్రయిస్తున్న గుట్కా, అంబర్ ప్యాకెట్లను స్వాధీ నం చేసుకున్నారు. 200 గుట్కా ప్యాకెట్లు, 150 అంబర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా ఎస్సై బాలకృష్ణ మాట్లాడుతూ అక్రమంగా గుట్కా ప్యాకెట్లను విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కృష్ణమోహన్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలి

**కురవి :** విద్యారంగ సమస్యలపై విద్యార్థులు భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోలెపాక వెంకన్న అన్నారు. ఆసంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కురవిలో సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్‌లో ఆవిర్భవించిన ఏఐఎస్‌ఎఫ్ స్వాతంత్ర్య పోరాటంతో పాటు, విద్యార్థి పోరాటాలు చేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్యను తుంగలో తొక్కుతున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో రాము, మహేందర్, శరత్, జ్యోతి, మాధవి, ఝాన్సీ, సరిత పాల్గొన్నారు.



పచ్చదనపు నీడన బెటాలియన్‌లోని పరిపాలనా కార్యాలయం



గతేడాది మామునూరు బెటాలియన్‌లో హరితహారంలో నాటిన 'ఆంధ్రజ్యోతి' టేకు వనం

# గ్రీన్ బెటాలియన్

పచ్చతివాచీని తలపించే హరిత పరవళ్లు.. పరిమళాలు వెదజల్లే పూల మొక్కల హరివిల్లులతో వర్ధిల్లే ప్రదేశమది.. పిచుకల్ కిచ్‌కిచ్ చప్పుళ్లు.. నెమళ్ల కేరింతలు.. కోయిలల కుహు కుహూ రాగాలే ఆ ప్రాంతానికి ప్రకృతిహారాలు. అదేదో ఉద్యానవనం అనుకుంటే తప్పులో కాలేసినట్టే! ఈ విశేషణాలన్నీ ఖిలా వరంగల్ మండలం 6వ డివిజన్ మామునూరు పరిధిలోని తెలంగాణ స్పెషల్ పోలీస్ నాలుగో బెటాలియన్ గురించి. ఇక్కడి కార్యాలయాలన్నీ పచ్చదనపు నీడలో సేదతీరుతుంటాయి. ఇటీవల బెటాలియన్‌లోని 300 ఎకరాల విస్తీర్ణంలో హరితహారం కింద విధించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటారు. హరిత సంపద పెంపునకు మరో అడుగువేశారు.. వివరాలివీ..

### హరిత సంపదను పెంపొందిద్దాం



మొక్కలు నాటడం ప్రతి పౌరుడి బాధ్యత. పర్యావరణ పరిరక్షణ జరగాలంటే అందరూ హరిత సంపదను పెంపొందించాలి. చెట్ల విలువ తెలియని వారికి వాటిపై అవగాహన కల్పించాలి. మొక్కలు నాటేలా ప్రోత్సహించాలి. బెటాలియన్‌లో స్థలం ఖాళీగా ఉండకుండా మొక్కలు నాటిస్తూనే ఉంటాం.

- చెరాయిల్ సన్నీ, టీఎస్ఎస్‌పీ నాలుగో బెటాలియన్ కమాండెంట్

- పచ్చదనానికి పెట్టిందిపేరుగా మామునూరు టీఎస్ఎస్పీ బెటాలియన్
- 300 ఎకరాల్లో హరితకాంతులు
- హరితహారం లక్ష్యాన్ని ఛేదించడంలో ముందంజ

**మామునూరు(వరంగల్ అర్బన్ జిల్లా)**


మామునూరులోని తెలంగాణ ప్రత్యేక పోలీసు నాలుగో బెటాలియన్‌లో పచ్చదనంతో పరిఢవిల్లుతోంది. ఇక్కడి పోలీసులు ఒకవైపు వృత్తిపరంగా విధులు నిర్వహిస్తూనే, మరోవైపు బెటాలియన్ ఆవరణలో మొక్కల పెంపకంపై దృష్టిసారిస్తున్నారు. ప్రస్తుత హరితహారం సందర్భంగానే కాదు.. గతంలోనూ ఇక్కడ పర్యావరణ పరిరక్షణ విషయంలో పోలీసు అధికారులు ఎంతో చొరవ చూపారు. ఆ ఫలితమే ప్రస్తుతం బెటాలియన్‌లో 300 ఎకరాల్లో విస్తరించి ఉన్న పచ్చదనం.

### జింకలు, ఎలుగుబంట్ల ఉనికి..

బెటాలియన్‌లోని అంతర్గత రహదారుల పొడవునా చెట్లు, తీగ మొక్కలు దర్శనమిచ్చి ఆహ్లాదాన్ని పంచుతాయి. ప్రధానంగా కొబ్బరి, మామిడి, టేకు, మర్రి, వేప, దురిసెన, బత్తాయి, నిమ్మ చెట్లు కనిపిస్తాయి. గులాబీ, గన్నేరు, చామంతి, కలబంద చెట్లు ఆకట్టుకుంటాయి. బెటాలియన్ చుట్టూ ఇనుప ఫెన్సింగ్ ఉండటంతో ఈ మొక్కలు పశువుల బారినపడే అవకాశాలే లేవు. ఇటీవల హరితహారం కింద నాటిన మొక్కలు కూడా చెట్లుగా ఎదుగుతున్నాయంటే అది కూడా ఓ ముఖ్య కారణం. కమాండెంట్ సన్ని ఆధ్వర్యంలో నాటి మొక్కలకు ఫెన్సింగ్ ఏర్పాటుచేయించి, రోజూ నీళ్లు పోయిస్తున్నారు. జింకలు, ఎలుగు బంట్లు, కుందేళ్లు, కొండ చిలువలు, పాముల సంఖ్య కూడా బెటాలియన్‌లో అధికంగానే ఉంటుందని తెలుస్తోంది.

### మూడోవిడత హరితహారంలో..

మూడోవిడత హరితహారంలో బెటాలియన్ కమాండెంట్ సన్ని ఆధ్వర్యంలో వేలాది మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి వచ్చిన సందర్భంగా బెటాలియన్ పరిసరాల పచ్చదనాన్ని చూసిన ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి కమాండెంట్ సన్ని చూపుతున్న చొరవను అభినందించారు. హరితహారంలో ప్రతి ఒక్కరు ఈ బెటాలియన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని అధికారులకు సూచించారు. బెటాలియన్ సందర్శించిన సందర్భాల్లో డీజీపీ అనురాగ్ శర్మ, రాష్ట్ర బెటాలియన్స్ ఐజీపీ అభిలాష బిస్తు, కలెక్టర్ ఆమ్రపాలి బెటాలియన్ కమాండెంట్ సన్నిని అభినందించారు. బెటాలియన్ ఆవరణలో 'ఆంధ్రజ్యోతి' అధ్వర్యంలో ప్రభుత్వం చేపట్టిన రెండో విడత హరితహారంలో 300 టేకు మొక్కలు నాటారు. ఇవి ప్రస్తుతం 6 ఫీట్ల వరకు పెరిగాయి.



మామునూరు టీఎస్ఎస్పీ బెటాలియన్



మొక్కలు నాటుతున్న తెలంగాణ బెటాలియన్స్ ఐజీపీ అభిలాష బిస్తు



కమాండెంట్ సన్నీని అభినందిస్తున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి



మూడోవిడత హరితహారంలో నాటిన మొక్కలు



తయారైన చికెన్, రొయ్య పచ్చళ్లు

సీతామహాలక్ష్మి

# వావ్ సీతామహాలక్ష్మీ పచ్చళ్లు

సంస్కృతి, సంప్రదాయాలే కాదు.. తెలంగాణ పచ్చళ్లు కూడా ఎల్లలు దాటుతున్నాయి.. మన దేశంలో పరదేశీ పాశ్చాత్య సంస్కృతి పుంతలు తొక్కుతున్న తరుణంలో విదేశాల్లో తెలుగు ఘుమఘుమల పరిమళిస్తున్నాయి. నాటి టీడీపీ హయాంలోని డ్వాక్రా బజారులతో వెలుగులోకి వచ్చిన బయ్యారం పచ్చళ్లు ఎలాంటి ప్రచారం లేకపోయినా కేవలం రుచులతోనే దుబాయ్, ఆస్ట్రేలియా, మలేషియా, అమెరికా దేశాలకు ఎగుమతి అవుతున్నాయి.. ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోయినా పచ్చళ్లు తయారుచేసి, విక్రయిస్తూ స్వశక్తితో పురోగమిస్తున్న బయ్యారానికి చెందిన గోగినేని సీతామహాలక్ష్మీ స్ఫూర్తిదాయక పయనంపై కథనం..

- మాంసం పచ్చళ్లకు జనం ఫిదా
- ఎల్లలు దాటుతున్న బయ్యారం వంటకాలు
- బ్రాండ్ లేదు.. ప్రచారం లేదు..
- అయినా ఆర్డర్ల వెల్లువ..
- ఏపీ సీఎం చంద్రబాబు పెద్ద ఫ్యాన్..
- దశాబ్ద కాలంగా రాష్ట్రవ్యాప్తంగా ఎగ్జిబిషన్లలో ప్రదర్శన
- స్వశక్తితో ఎదుగుతున్న సీతామహాలక్ష్మి
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డ్వాక్రా బజార్లతో వెలుగులోకి

**బయ్యారం (మహబూబాబాద్ జిల్లా)**

నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణా జిల్లా కూచిపూడి ప్రాంతానికి చెందిన గోగినేని ప్రసాద్, సీతామహాలక్ష్మి దంపతులు 1992లో జీవనోపాధి నిమిత్తం బయ్యారం ప్రాంతానికి వచ్చారు. తొలుత కొన్నాళ్లు మనుగడ కోసం పోరాడిన వీరికి 1993లో చంద్రబాబునాయుడు ప్రభుత్వం అధికారంలోకి రావడం అనుకోని వరంలా పరిణమించింది. టీడీపీ అధికారం చేపట్టగానే వెలుగు సంస్థ ద్వారా డ్వాక్రా బజార్లను స్థాపించడంతో సీతామహాక్ష్మి ఆ అవకాశాన్ని అందిపుచ్చుకున్నారు. పచ్చళ్ల తయారీ యూనిట్ ఏర్పాటుపై దృష్టిసారించారు. టీడీపీ అధికారంలో ఉన్న తొమ్మిదేళ్ల పాటు వివిధ జిల్లాల్లో ఏర్పాటు చేసిన డ్వాక్రా ప్రదర్శనల్లో సీతామహాలక్ష్మి స్టాల్ తప్పనిసరిగా ఉండేది. ఈ క్రమంలోనే 2003-04లో సీతామహాలక్ష్మి నాటి సీఎం చంద్రబాబు నాయుడు చేతులమీదిగా పచ్చళ్ల తయారీలో అవార్డు అందుకున్నారు. ప్రస్తుతం డ్వాక్రా బజార్లు మరుగునపడటంతో తనకున్న పాత పరిచయాలతో ఇంటి వద్దనుంచే దేశీ, విదేశీయప్రాంతాలకు పచ్చళ్లను ఎగుమతి చేస్తూ ఉపాధి పొందుతున్నారామె.

### 23 రకాల పచ్చళ్లు.. పిండి వంటళ్లు..

సీతామహాలక్ష్మి మొత్తం 23 రకాల పచ్చళ్లు తయారు చేస్తున్నారు. వాటిలో మాంసాహార పచ్చళ్ల తయారీ ఎంతో ప్రత్యేకం.. రొయ్యలు, చేపలు, మటన్, చికెన్, గోంగూర చికెన్, గోంగూర మటన్ పచ్చళ్ల తయారీలో ఆమె దిట్ట. దీంతో పాటు వంకాయ, ములక్కాయ, కాకరకాయ, దొండ, దబ్బనారింజ పచ్చళ్ల తయారీలోనూ ఆమెకు ఆమే సాటి. నువ్వు చింతచిగురు పొడి, నల్లకారం, కరివేపాకు కారంతో పాటు వెన్న పకోడి, వెన్న పూస, కొబ్బరి బూరెలు, గవ్వలను కూడా ఆర్డర్లపై ఆమె తయారుచేసి అందిస్తుంటారు.

### ఎగ్జిబిషన్లు వేదికగా..

1994లో డ్వాక్రా బజార్లు స్థాపించిన నాటి నుంచి సుమారు 2003 వరకు తొమ్మిదేళ్ల పాటు సీతామహాలక్ష్మీ పలు జిల్లాలలో పర్యటిస్తూ తాను తయారు చేసిన ఉత్తులను ప్రదర్శించారు. తొలుత ఖమ్మం జిలాల్లో ఏర్పాటు చేసిన డ్వాక్రా బజారులో అడుగుపెట్టిన ఆమె అనంతరం హైదరాబాద్‌లోని అసెంబ్లీతో పాటు నాంపల్లి, నెక్లెస్ రోడ్‌లో నిర్వహించిన ఎగ్జిబిషన్‌లో పలు దఫాలుగా 40రోజుల పాటు పచ్చళ్లు, పిండివంటలు ప్రదర్శించారు. సంకాంత్రి పండుగ సందర్భంగా ప్రతి ఏడాది జనవరిలో కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన శాలివాహన శక ఉత్సవాల్లో.. కృష్ణా పుష్కరాల సందర్భంగా విజయవాడలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో తాను తయారుచేసిన ఉత్పత్తులను ప్రదర్శించి, విక్రయించారు. ప్రస్తుత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం, హైదరాబాద్ అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసిన పచ్చళ్లు, పిండివంటల ప్రదర్శనలను తిలకించిన నాటి సీఎం చంద్రబాబునాయుడు సీతామహాలక్ష్మీ పచ్చళ్లపై కితాబిచ్చారు.



పచ్చడిని తయారు చేస్తున్న గోగినేని సీతామహాలక్ష్మి

### ప్రభుత్వ ప్రోత్సాహం అవసరం

పచ్చళ్ల విక్రయానికి ప్రభుత్వం తగు ప్రోత్సాహం అందించాలి. డ్వాక్రాబజారుల ఏర్పాటుతో నా కష్టానికి ఒకింత ఫలితం దక్కింది. అనంతర కాలంలో ఇంటి నుంచే పచ్చళ్లను విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాను. మా లాంటి పచ్చళ్లు, పిండివంటల తయారీదారులకు అండగా ఉండాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంటుంది.

- సీతామహాలక్ష్మి, పచ్చళ్ల తయారీదారురాలు

### కేవీకే ఆధ్వర్యంలో శిక్షణ..

పలు రకాల పచ్చళ్ల తయారీలో దిట్టని తేలడంతో ఖమ్మం జిల్లా వైర నియోజకవర్గంలో కృషి విజ్ఞాన్ కేంద్రం(కేవీకే) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో సీతామహాలక్ష్మీ నాలుగు రోజుల పాటు పాల్గొని పచ్చళ్ల తయారీపై శిక్షణ ఇచ్చారు. పచ్చళ్ల తయారీలో పేరుగాంచిన గోగినేని సీతామహాలక్ష్మికి నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు పురస్కారం ప్రదానం చేశారు.



దప్పు కళాకారుల విన్యాసంలో రవి

# సవాళ్లకు సై శ్రమకు జై

ఉపాధి దొరికిన రోజే కళాకారుల కడుపులోకి నాలుగు మెతుకులు వెళ్తున్నాయి... పని దొరకని రోజు బారులో బేరర్‌గా, ఎవరైనా చనిపోతే డప్పు కొట్టే పని చేస్తున్నారు కొందరు.. నటనపై ఉన్న అభిరుచితో ప్రైవేటు ఆల్బమ్‌లలో నటించి, ఇచ్చిన కాడికి తీసుకుంటున్నారు ఇంకొందరు.. మొత్తానికి శ్రమజీవన ఔన్నత్యంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు పలువురు యువ కళాకారులు. సోమరితనంతో ఇంటిపట్టునే ఉంటూ.. సమాజంలో నిష్ప్రయోజకులుగా మిగిలేవారు ఇటువంటి వారిని చూసి స్ఫూర్తిపొందాలి. 'శ్రమయేవ జయతే' నినాదానికి నిదర్శనంగా నిలుస్తున్న దరువు కళాకరుల అలుపెరగని జీవన సమరంపై కథనమిది.

- పరకాల(వరంగల్ రూరల్ జిల్లా)

శ్రమజీవన ఔన్నత్యాన్ని చాటుతున్న యువ కళాకారులు
ఓ వైపు కళా రంగంలో..
మరోవైపు ఇతరత్రా మార్గాల్లో ఉపాధి

### నటనా చాతుర్యం ఉన్నా.. ప్రోత్సాహం దొరకక



వరంగల్ రూరల్ జిల్లా పరకాల మండలం మాధారం కాలనీకి చెందిన కోగిల రవి, గూడెల్లి రంజిత్‌కుమార్, బొల్లె రాంబాబులు మంచి కళాకారులు. వీరిలో రవి చిన్న చిన్న వేషాలు వేసి ఆర్టిస్టుగా రాణిస్తున్నారు. వరలక్ష్మీవ్రతం, రేలమ్మ రేలా, రింగుడు బిల్ల, నిర్మల, బతుకమ్మ పాట, పిల్ల వొయ్యారి పిల్ల అనే ప్రైవేట్ ఆల్బమ్‌లలో నటించారు. ఇటీవల పరకాలను రెవెన్యూ డివిజన్ చేయాలని కోరుతూ డప్పు కళాకారుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడంలో కీలక పాత్ర ఆయనదే. ప్రస్తుతం వీరి కుటుంబం కూడా ఎన్నో ఆర్థిక సమస్యలతో సతమతం అవుతోంది.

### ఘూటింగ్‌లో యాక్టరై.. బార్‌లో బేరరై..



పరకాల పట్టణానికే చెందిన మరో కళాకారుడు బొల్లె రాంబాబు గత ఐదేళ్లుగా డ్యాన్స్‌మాస్టర్‌గా రాణిస్తున్నారు. బ్యాగ్‌శీనుగాడు అనే సినిమాకు ఆయన కొరియోగ్రాఫర్‌గా చేశారు. ప్రైవేటు ఆల్బమ్‌లలో వేషాలు వస్తే నటించి, ఇచ్చిన కాడికి పారితోషికం తీసుకుంటారాయన. డబ్బు సంపాదన ధ్యేయంతో కాకుండా.. నటనపై ఆసక్తితో ఆయన ప్రైవేటు ఆల్బమ్‌లలో నటిస్తుంటారు. వచ్చే కొద్దిపాటి మొత్తంతో రాంబాబు కుటుంబం గడిచే పరిస్థితి లేదు. ఓ వైపు నటనాభిరుచి.. మరోవైపు ఆకలి కేకలు.. ఈ దుస్థితిని అధిగమించేందుకు ఆయన ఘూటింగ్ లేని సమయాల్లో బార్లలో బేరర్‌గా పనిచేసి ఉపాధి పొందుతుంటారు. తద్వారా వచ్చే కొద్దిపాటి మొత్తంతో ఇంటి ఖర్చులు వెళ్లదీస్తుంటారు. ఎస్సీలకు 3 ఎకరాల భూపంపిణీ పథకంలో భాగంగా తమకు స్థలాన్ని కేటాయించాలని ఆయన కోరుతున్నారు.

### ఆసక్తి ఉన్నా.. చేయూత కరువు..



పరకాలకు చెందిన గూడెల్లి రంజిత్‌కుమార్ యువ కళాకారుడు. ఈయన ప్రముఖ డైరెక్టర్ కృష్ణవంశీ వద్ద ఏడాదిపాటు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశారు. 'మౌనరాగమా' అనే ప్రైవేట్‌సాంగ్‌తో పాటు, పలు ప్రైవేట్ ప్రోగ్రాంలకు డైరెక్షన్ చేశారు. పీజీ పూర్తి చేసి డైరెక్షన్‌పైన ఉన్న మమకారంతో అనేక ప్రైవేట్ ప్రోగ్రాంలను నిర్వహిస్తున్నారాయన. 15 ఏళ్లుగా కళారంగమే లోకంగా కొనసాగుతున్నప్పటికీ చేయూత లేక దుర్భర జీవితాన్ని గడుపుతున్నారాయన.

# నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్

## కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

నియామకం

### ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ

**గు**జరాత్ కేడర్ ఐఏఎస్ అధికారిణి, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రిన్సిపల్ సెక్రటరీ అపర్ణ ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అపర్ణ మూడేళ్ల ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకులో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక దేశాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తారు.

### నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్



**నీ**తి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా ప్రముఖ ఆర్థికవేత్త రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. 2015 జనవరి నుంచి వైస్ చైర్మన్‌గా సేవలందించిన అరవింద్ పనగడియా రాజీనామా చేయడంతో రాజీవ్‌ను ఆ స్థానంలో నియమించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజీవ్ వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఫిక్కీ సెక్రటరీ జనరల్‌గా, సీఐఐ ముఖ్య ఆర్థిక సలహాదారుగా సేవలందించారు. పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వశాఖల్లో, ఆసియా అభివృద్ధి బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రాజీవ్ కుమార్‌తో పాటు ఎయిమ్స్ వైద్యుడు వినోద్ పాల్‌ను కూడా నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది.

### 45వ సీజేగా దీపక్ మిశ్రా

**సు**ప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత సీజే జస్టిస్ జగదీష్ ఖేహర్ ఆగస్టు 27న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో దీపక్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. మిశ్రా 2018 అక్టోబరు 3 వరకు పదవిలో ఉంటారు. 1990-91లో సుప్రీంకోర్టు 21వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన రంగనాథ్ మిశ్రా మేనల్లుడే దీపక్ మిశ్రా. దీపక్ గతంలో పట్నా, ఢిల్లీ హైకోర్టు సీజేగా సేవలందించారు.

### ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణం

**భా**రత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆగస్టు 11న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్‌హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఆగస్టు 6న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై వెంకయ్య విజయం సాధించారు. ఏపీ నుంచి ఉపరాష్ట్రపతి పదవి అలంకరించిన మూడో వ్యక్తి వెంకయ్యనాయుడు. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, వి.వి.గిరి. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి అయ్యారు.

### తొలి ప్రైవేట్ క్షిపణి తయారీ

**దే**శంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి విడిభాగాల తయారీ సంస్థ 'కళ్యాణి-రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్'ను ఆగస్టు 3న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా భారత్‌కు చెందిన కళ్యాణి గ్రూప్, ఇజ్రాయెల్‌కి చెందిన రఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ సంయుక్తంగా ఈ పరిశ్రమను హార్డ్‌వేర్ పార్కులో ఏర్పాటు చేశాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కళ్యాణి గ్రూప్ 51 శాతం, రఫెల్ 49 శాతం వాటాతో ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ కర్మాగారంలో రిమోట్ ఆయుధాలను, యాంటీ ట్యాంక్ మిస్సైల్స్‌ను, అత్యాధునిక క్షిపణి వ్యవస్థ పరికరాలను తయారు చేయనున్నారు.

అవార్డులు

### గోరటి వెంకన్న, సుద్దాలకు 'జాలాది'

**సి**నీ రచయిత జాలాది జయంతిని పురస్కరించుకొని విశాఖలో ఆగస్టు 9న జాలాది జాతీయ పురస్కారాలను అందజేశారు. ప్రజాకవి గోరటి వెంకన్నకు జాలాది జీవితకాల సాఫల్య పురస్కారం, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు జాలాది జాతీయ పురస్కారం అందించారు. ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులను అందజేశారు. జాలాది రాజారావు 1500కి పైగా సినీ గేయాలు రాశారు. గుడివాడలో జన్మించిన జాలాది ఎక్కువగా జానపద గేయాలను రచించారు.

### భారత డిజిటల్ గ్రంథాలయ యాప్‌కి 'గ్లోబల్'

**జా**తీయ డిజిటల్ గ్రంథాలయ యాప్‌కు 'ఎంబిలియంత్ దక్షిణాసియా-2017' అవార్డు దక్కింది. అభ్యసనం, విద్య విభాగంలో విద్య సంబంధ అభివృద్ధిలో మొబైల్ యాప్ ఆధారిత ఆవిష్కరణకుగానూ ఈ అవార్డు లభించింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ యాప్‌ను రూపొందించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం భారతీయ భాషల్లో విద్య విషయ, బోధన అంశాలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నదే ఈ డిజిటల్ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. ఈ డిజిటల్ గ్రంథాలయ యాప్‌లో కోటికి పైగా విషయాంశాలు 200 భాషల్లో అందుబాటులో ఉన్నాయి.

### దేవ్ పటేల్‌కి 'ఏషియన్ గేమ్ చేంజర్స్'



**స్ల**మ్‌డాగ్ మిలియనీర్ చిత్ర నటుడు దేవ్ పటేల్ 'ఏషియన్ గేమ్ చేంజర్స్ అవార్డు-2017'కి ఎంపికయ్యారు. దేవ్ లయన్ హార్ట్ ప్రచారం ద్వారా దేశంలోని ఇల్లులేని చిన్నారుల కోసం 2.5 లక్షల డాలర్ల నిధులను సేకరించారు. పేద పిల్లల సంక్షేమం కోసం దేవ్ చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కింది. ఆగాఖాన్‌కు లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు లభించింది. తదాషి యనాయ్, నర్గేవ్, సౌనిటా అలిజాదేలకు కూడా గేమ్‌చేంజర్స్ అవార్డు దక్కింది. 2017 నవంబరు 1న ఐక్యరాజ్య సమితి వీరికి అవార్డులను ప్రదానం చేస్తుంది.

క్రీడలు

### పరుగుకు బోల్ట్ వీడ్కోలు



**ది**గ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ తన చివరి వంద మీటర్ల పరుగును కాంస్యంతో ముగించాడు. లండన్‌లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో బోల్ట్ 9.95 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన జస్టిన్ గాట్లిన్ 9.92 సెకన్లతో రేసు పూర్తిచేసి స్వర్ణం గెలుచుకొన్నాడు. మరో అథ్లెట్ కోల్‌మన్ 9.94 సెకన్లతో రజతం సాధించాడు. 100మీ. 9.58 సెకన్లు, 200మీ. 19.19 సెకన్లతో బోల్టు రికార్డులను నెలకొల్పాడు. 2008, 2012, 2016లో వరుసగా మూడు సార్లు 100మీ., 200మీ. పరుగులో స్వర్ణాలు గెలిచిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. 8 ఒలింపిక్ పసిడి పతకాలను సొంతం చేసుకొన్నాడు. 11 సార్లు ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచాడు.

### టెస్టుల్లో నెంబర్‌వన్ బౌలర్ జడేజా

**ఐ**సీసీ తాజా ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్ రవీంద్ర జడేజా బౌలింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్‌కు చెందిన షకీబుల్ హసన్‌ను వెనక్కు నెట్టి నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బౌలింగ్‌లో కూడా జడేజా నెంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్‌లో పూజారా 3, కోహ్లీ 5, రహానే 6వ స్థానంలో నిలిచారు. బౌలింగ్‌లో అశ్విన్ మూడో స్థానానికి పడిపోయారు.

### ముంబై అథ్లెట్ సరికొత్త రికార్డు

**ముం**బైకి చెందిన అథ్లెట్ సమీర్‌సింగ్ 100 రోజుల్లో 9964 కి.మీ. పరిగెత్తి సరికొత్త రికార్డు సృష్టించాడు. రన్నింగ్ కోచ్ అయిన సమీర్ 100 రోజుల్లో 10 వేల కి.మీ. పరిగెత్తే లక్ష్యంతో ఏప్రిల్ 29న పరుగు మొదలు పెట్టాడు. 100వ రోజు ఆగస్టు 6న 150 కి.మీ. పరిగెత్తాల్సి ఉండగా 114 కి.మీ.కే పరుగు ముగించాడు. సమీర్ మూడు నెలల మారథాన్ అంతా ముంబై మురికివాడలు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో సాగింది.

### విజేందర్ జైత్రయాత్ర

**భా**రత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ఆగస్టు 5న ముంబైలో జరిగిన ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్ పోరులో చైనా బాక్సర్ జుల్ఫికర్ మైమైటియాలిని ఓడించి టైటిల్ సాధించాడు. విజేందర్‌కు వరుసగా ఇది తొమ్మిదో బౌట్ విజయం, ప్రొఫెషనల్ కెరీర్‌లో అడుగు పెట్టిన నాటి నుంచి విజేందర్ ఓటమిని ఎరుగక విజయాలు సాధిస్తున్నాడు.

## స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

**దుస్తులను** ఉతకడానికి సబ్బు, పొడి రూపంలో డిటర్జెంట్లను ఉపయోగించడం మనందరికీ తెలిసిందే. నాణ్యత ఆధారంగా పలు ధరల్లో రకరకాల డిటర్జెంట్లు అన్ని వర్గాలవారికి ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయి. ఫ్యాబ్రిక్ కేర్ మీద పెరుగుతున్న అవగాహన వల్ల సువాసన భరితమైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. మన దేశంలో మొత్తం డిటర్జెంట్స్ మార్కెట్ 2015కిగాను రూ.16184 కోట్లు ఉందని అంచనా వేశారు. ఇది 2019 నాటికి 19 శాతం వరకు వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితమైన డిటర్జెంట్స్ వినియోగం నేడు గ్రామాలకు, చిన్న చిన్న పల్లెలకు విస్తరించింది.

## లిక్విడ్ డిటర్జెంట్స్



**తక్కువగా ఉన్న తలసరి వినియోగం:** అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో డిటర్జెంట్స్ తలసరి వినియోగం చాలా తక్కువగా అంటే ఏడాదికి 2.7 కేజీలు మాత్రమే ఉంది. ఫిలిప్పీన్స్, మలేషియా దేశాల్లో 3.7 కిలోలు, అమెరికాలో 10 కిలోలు ఉండటం గమనార్హం. అయితే ఇటీవల మన దేశంలో కూడా వీటి వినియోగం చెప్పుకోదగిన రీతిలో పెరుగుతుందని మార్కెటింగ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

**ద్రవరూప డిటర్జెంట్స్:** మనదేశంలో డిటర్జెంట్ ఉత్పత్తుల్ని ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి డిటర్జెంట్ పౌడి, డిటర్జెంట్ సబ్బు. వీటిని మళ్లీ రెండు రకాలుగా విభజించవచ్చు.

**పాపులర్ / ఎకానమి ఉత్పత్తులు:** ఇవి తక్కువ ధరలో లభిస్తాయి. వీటిని పేద, దిగువ మధ్యతరగతి వారికోసం ఉద్దేశించారు.

**మధ్యస్థ ధర ఉత్పత్తులు:** వీటిని మధ్య తరగతి కుటుంబాలకు ప్రత్యేకించారు.

**ప్రీమియం ఉత్పత్తులు:** వీటిని ధనిక, సంపన్న వర్గాలకోసం కేటాయించారు.

నాణ్యత ఆధారంగా ధరలను సమతౌల్యం చేస్తూ ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పటికే సర్వసాధారణమైనప్పటికీ మనదేశంలో మాత్రం ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న ఉత్పత్తి 'లిక్విడ్ డిటర్జెంట్'. బార్ సబ్బులు, లిక్విడ్ & పొడి రూప డిటర్జెంట్ల కంటే సమర్థంగా పనిచేయకపోవడం, వినియోగదారుల చేతులకు హానికారకంగా మారడం వల్ల వాటి వినియోగం క్రమంగా తగ్గుతూ వచ్చింది. మనదేశంలో కూడా సబ్బులకు బదులుగా ద్రవరూప డిటర్జెంట్స్ వాడకం ప్రారంభమైందనే చెప్పాలి.

**లిక్విడ్ డిటర్జెంట్స్ వినియోగం:** ఇతర డిటర్జెంట్స్ లాగే ద్రవరూప డిటర్జెంట్స్‌ను కూడా బకెట్ వాషింగ్‌లో, టాప్ లోడ్& ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషిన్లలో సైతం ఉపయోగించవచ్చు. 2008లో భారతదేశ లిక్విడ్ డిటర్జెంట్స్ మార్కెట్ రూ.60 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.350 కోట్ల స్థాయికి వృద్ధి పొందినట్లు అంచనా. అంటే ఏటా 35 శాతం వరకు పెరుగుతున్నట్లు చెప్పవచ్చు.

**యంత్ర పరికరాలు:**

- స్టెయిన్‌లెస్ స్టీల్ కెటిల్ మిక్సర్
- వాటర్ ఫెజ్
- లిక్విడ్ పంప్
- వాటర్ చిల్లర్
- ఎయిర్ కంప్రెషర్
- వాటర్ హీటింగ్ సిస్టం
- సెమి ఆటోమెటిక్ బాటిల్ ఫిల్లింగ్ యంత్రం
- షింక్ ర్యాపింగ్ ప్యాకింగ్ యంత్రం
- ఇతర పరికరాలు

**ముడి పదార్థాలు**

- పాలిమర్
- ఎఒఎస్
- యాసిడ్ స్లరి
- ఎస్ఎల్ఎస్
- ఎస్ఎల్ఇఎస్
- యూరియా
- ఫైన్ సాల్ట్
- కాస్టిక్ సోడా
- పర్ఫ్యూమ్స్
- కలర్స్

**తయారీ విధానం:** ముందుగా నిర్ణయించిన వివిధ ముడి పదార్థాలను నిర్ణీత నిష్పత్తుల్లో కెటిల్ మిక్సర్‌లో వేడిచేసి బాగా కలుపుతారు. ఎటువంటి ముక్కలు లేకుండా బాగా కలిపి చిల్లర్ ద్వారా చల్లబరుస్తారు. చల్లని లిక్విడ్ డిటర్జెంట్‌ను 100మిలీ, 250 మిలీ, 500 మిలీ, 1 లీ బాటిల్స్‌లో నింపి ప్యాకింగ్ చేసి మార్కెటింగ్‌కు పంపుతారు. బల్క్ వినియోగదారుల కోసం 5 లీ, 10 లీ ప్లాస్టిక్ క్యాన్లలో ప్యాక్ చేసి మార్కెటింగ్ కోసం పంపుతారు.

**మార్కెటింగ్:** లిక్విడ్ డిటర్జెంట్ క్రమేణా ప్రాచుర్యం పొందుతోంది కాబట్టి నగరాలు, పట్టణాల్లోని సూపర్ మార్కెట్లు, కిరాణాషాపుల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ప్రత్యక్ష/ పరోక్ష మార్కెటింగ్ విధానాలను అనుసరించవచ్చు.

**పరిశ్రమ వివరాలు:**

**ఉత్పత్తి సామర్థ్యం:** 400 లీ/ రోజుకు(ఒక షిఫ్ట్‌లో)


**పరిశ్రమ వ్యయం:** రూ.45 లక్షలు

# How much did the member gain?

## QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40
(4) ₹ 26.90 (5) None of these
2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 15 days
(5) None of these
3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour
(4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour
4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.50 (2) ₹ 14 (3) ₹ 15 (4) ₹ 12.50
(5) None of these
5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

**Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question. Pie-chart show the percentage distribution of number of students who likes different subject**
**Total number of students = 1800**




6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is **approximately** what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69%
(5) None of these
7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998
(5) None of these
8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these
9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 8 : 15
(5) None of the above
10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these
11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM. Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and the second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10:15 AM (2) 02:30 PM (3) 11:30 AM
(4) 01:45 PM (5) 01:35 PM
12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m
13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25
(5) ₹ 170
14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively. If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?



**B. Krishna Kishore**
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.

### *RRB, PO's & Clerks Special*

(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours
(4) 1 hours (5) 5 hours

## Answers With Explanation

1. (1) C.I – S.I $= P\left(\frac{R}{100}\right)^2$
$\Rightarrow 16 = P\times\left(\frac{10}{100}\right)^2$
$\Rightarrow$ P = ₹1600
When interest compounded half-yearly,
C.I = $1600\left[\left(1+\frac{5}{100}\right)^4-1\right]$
$= 1600\times\left(\frac{194481}{160000}-1\right)$
$= 1600\times\frac{34481}{160000}$ = ₹ 344.81
S.I = $\frac{1600\times2\times10}{100}$ = ₹ 320
∴ Required difference
= 344.81 – 320 = ₹ 24.81
2. (2) Nisha takes 25 days to complete the work.
Alka is 25% efficient than Nisha
So, she takes $25\times\frac{4}{5}$ = 25 days.
Let Alka $x$ days to complete the work.
$\frac{x}{20}+5\left(\frac{1}{20}+\frac{1}{25}\right)=1$
$\Rightarrow \frac{x}{20}+5\times\frac{9}{100}=1$
$\Rightarrow \frac{x}{20}=1-\frac{9}{20}$
$\Rightarrow \frac{x}{20}=\frac{11}{20} \Rightarrow x = 11$ days
3. (1) Let the duration of Journey be $x$ hours.
$\frac{600}{x}-\frac{600}{x+\frac{1}{2}}=200$
$\Rightarrow \frac{600}{x}-\frac{1200}{2x+1}=200$
$\Rightarrow 2x^2+x-3=0$
$\Rightarrow 2x^2-2x+3x-3=0$
$\Rightarrow 2x(x-1)+3(x-1)=0$
$\Rightarrow (2x+3)(x-1)=0 \Rightarrow x=\frac{-3}{2}, 1$
Ignore the –ve vanue of $x$.
∴ Time = 1 hour
4. (4) Here, $\frac{\text{Wheat}}{\text{Oil}}=\frac{4}{9}$
$\frac{\text{Oil}}{\text{Tea}}=\frac{1.5}{14}=\frac{3}{28}$
$\frac{\text{Tea}}{\text{Coffee}}=\frac{5}{2}$
∴ Ratio of Wheat, Oil, Tea and Coffee
= 20 : 45 : 420 : 168
Cost of coffee per kg $=\frac{462}{11}$ = ₹ 42
∴ Cost of 2.5 kg wheat
$=\frac{42}{168}\times20\times2.5$ = ₹ 12.5
5. (5) Required probality
$=\frac{6c_1\times24c_1}{30c_2}+\frac{6c_2}{30c_2}$
$=\frac{6\times24}{435}+\frac{15}{435}=\frac{48}{145}$

**(6-10) :**
6. (1) No. of male who likes Physics
$= 1800\times\frac{17}{100}\times\frac{7}{9}=238$
Total no. of students who like Chemistry $= 1800\times\frac{23}{100}=414$
∴ Required % $=\left(\frac{238}{414}\times100\right)\%$
= 57.48% ≈ 57%
7. (2) Required total
$= 1800\times\left(\frac{23+12+27}{100}\right)$
$= 1800\times\frac{62}{100}=1116$
8. (2) Total no. of students who like English and Physics together
$= 1800\times\left(\frac{27+17}{100}\right)=792$
Total no. of students who like Mathematics and Biology together
$= 1800\times\left(\frac{13+12}{100}\right)=450$
∴ Required difference
= 792 – 450 = 342
9. (5) Required ratio
= 13 : 8
10. (3) No. of students who like Mathematics
$= 1800\times\frac{13}{100}\times\frac{150}{100}$
= 351
No. of students who like Hindi
$= 1800\times\frac{8}{100}\times\frac{75}{100}=108$
∴ Required total
= 351 + 108 = 459
11. (2) Let both trains meet $t$ hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for $(t-3)$ hours
Distance travelled by first train
= $150t$ km
Distance travelled by second train
= $200(t-3)$ km
ATQ,
Total distance covered = 2375 km
$\Rightarrow 150t+200(t-3)=2375$
$\Rightarrow 350t=2375+600$
$\Rightarrow 350t=2975$
$\Rightarrow t=8.5$ hours
∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours
= 2 : 30 PM
12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell
$= 2\pi r=\pi d$
The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.
∴ Distance travelled in one revolution
$=\frac{7700}{3500}=\frac{11}{5}$ m.
$\Rightarrow \pi d=\frac{11}{5}$
$\Rightarrow \frac{22}{7}\times d=\frac{11}{5}$
$\Rightarrow d=0.7$ m
We need to double the distance covered in 3500 revolution.
∴ Distance covered in one revolution should be doubled.
∴ New diameter of wheel should be 2 × 0.7
= 1.4 m.
13. (2) M.P of an article = ₹ 50,000
Discount given = 5% on M.P
∴ S. P $= 50000\times\frac{95}{100}$
= ₹ 47,500
S.P of members
$= 47,500\times\frac{85}{100}$ = ₹40,375
and additional discount for cash payment
$= 40,375\times\frac{97}{100}$
= ₹ 39,163.75
∴ Gain = 39,163.75 – 39000 = ₹ 163.75
14. (1) The part of tank filled by pipe A and B in 1 hour
$=\left(\frac{1}{6}+\frac{1}{10}\right)=\frac{4}{15}$
The part of tank filled by pipe B and C in 1 hour
$=\left(\frac{1}{10}+\frac{1}{15}\right)=\frac{1}{6}$
So, the part of tank filled up in 2 hrs
$=\frac{4}{15}+\frac{1}{6}=\frac{13}{30}$
Then, in 4 hours $= 2\times\frac{13}{30}$
$=\frac{13}{15}$
∴ Empty part $= 1-\frac{13}{15}=\frac{2}{15}$
So, the empty part of tank will be filled up by pipe A and B.
∴ Required time $=\left(\frac{2}{15}\times\frac{15}{4}\right)$
$=\frac{1}{2}$ hours
∴ Total time taken $= 4+\frac{1}{2}=4\frac{1}{2}$ hours

## ఉద్యోగాలు

### ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **'అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.
**మొత్తం ఖాళీలు:** 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)
**అర్హత:** డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
**వయసు:** 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
**ఎంపిక:** ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
**ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు:** ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్& ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.
టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.
**టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు:** తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.
**పరీక్ష ఫీజు:** రూ.100
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 2
**వెబ్‌సైట్:** www.mha.nic.in

## అడ్మిషన్స్

### తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.
**కోర్సు కాలవ్యవధి:** మూడేళ్లు
**గవర్నమెంట్ సంస్థలు - సీట్లు:** ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజిఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32
ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
**అర్హత:** 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.
**వయసు:** జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
**ఎంపిక:** అకడమిక్ మెరిట్ ఆధారంగా
**గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 18
**ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ:** అక్టోబరు 7
**క్లాసులు ప్రారంభం:** అక్టోబరు 21 నుంచి
**రిజిస్ట్రేషన్ ఫీజు:** రూ.200
**రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ:** ఆగస్టు 24
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 28
**ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 4
**వెబ్‌సైట్:** http://dme.telangana.gov.in

## టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

## ఔనా!

హమ్మింగ్ బర్డ్ గుండె నిమిషానికి 1260 సార్లు కొట్టుకుంటుంది!



## సూక్తి

శత్రువులు ద్రోహ ం చేసినా.. ఆశలు ఆవిరైనా.. గూడు చెదిరినా.. సంకల్పం వీడరాదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి.. అప్పుడే విజయం సాధిస్తారు.

## రంగులు వేయండి



## జంతర్‌మంతర్

1. కాప్రారం ▸..............................
2. ఆయంల ▸..............................
3. కరంర్పూ ▸..............................

## జంబ్లింగ్ వర్డ్స్

1. OWOL ▸.....................
2. YRAE ▸.....................
3. TECU ▸.....................

కాంక్రీట్ నగరాల్లో పిల్లలు ఆడుకోవడానికి స్థలమే దొరకడం లేదు. అక్కడక్కడా ఉన్న పార్కులే వారికి ఆట స్థలాలవుతున్నాయి. సెలవులొస్తే చాలు పార్కులన్నీ పిల్లల ఆటలతో సందడిగా ఉంటాయి. అలాంటి పార్కులను కూడా ప్రభుత్వం కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తే..! పిల్లలు సైతం ఆ నిర్ణయాన్ని అడ్డుకుంటారు. ఇందుకు మంచి ఉదాహరణ ఢిల్లీకి చెందిన ఏడేళ్ల పాప నవ్యాసింగ్. తన ఇంటి దగ్గరున్న పార్క్‌ను అధికారులు తొలగించాలని చూస్తే 'మా సంతోషాన్ని దూరం చేస్తారా?' అంటూ కోర్టుకెళ్లి మరీ ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకుంది.

# పార్క్ కోసం పాప పోరాటం



**పా**ర్కులు పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు కాసేపు సేదతీరడానికి ఏర్పాటు చేసినవి. పార్కులో ఆడుకునే ఆ గంటసేపే పిల్లలకు ఎంతో సంతోషాన్నిస్తుంది. ఆ సంతోషాన్ని దూరం చేయాలని ప్రయత్నిస్తే పిల్లలు పులిలా మారి తిరగబడతారు. అలా తిరగబడి పార్కును తొలగించే ప్రయత్నాలు అడ్డుకుంది. ఢిల్లీకి చెందిన ఏడేళ్ల బాలిక నవ్యాసింగ్. తను రోజూ సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న పార్కులో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుంది. రోహిణి సెక్టార్ 8లో ఉన్న ఆ 'హనుమాన్ మందిర్' పార్క్ 30 ఏళ్లుగా కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. ఉన్నట్టుండి ఒకరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు పార్కును తొలగిస్తున్నట్లు కాలనీవాసులకు చెప్పారు. కారణమేంటని అడిగితే పార్కును తొలగించి కమ్యూనిటీ హాల్ కడతామని సమాధానమిచ్చారు. ఎంతోమందికి ఆహ్లాదాన్ని పంచుతోన్న పార్కును తొలగించడమేంటని అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. పార్కును తొలగిస్తున్న విషయం పిల్లల చెవిన పడింది. దాంతో నవ్యాసింగ్ 'ప్రభుత్వ నిర్ణయాన్ని ఆపడానికి ఏమీ చేయలేమా?' అని తండ్రిని ప్రశ్నించింది. నవ్యాసింగ్ తండ్రి ధీరజ్‌కుమార్ న్యాయవాది. కూతురు వేసిన ప్రశ్నతో ఆ తండ్రి ఆలోచనలో పడ్డాడు. తన కూతురు పార్కును కాపాడాలని ప్రయత్నిస్తున్న విషయం అర్థమయింది. 'కోర్టులో కేసు వేయడం ద్వారా అడ్డుకోవచ్చ'ని చెప్పాడు. అయితే 'నేను కేసు వేస్తాను' అని తండ్రి సహాయంతో కోర్టులో కేసు వేసింది. 'ఇప్పటికే కొంత పార్కు స్థలం ఆక్రమణకు గురయింది. పిల్లలు ఆడుకునే వస్తువులను తొలగించి మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు అనుమతినిచ్చారు. పార్కులు లేకుండా పోతే కాలనీవాసులపై, ముఖ్యంగా పిల్లలపై ఎక్కువ ప్రభావం పడుతుంది' అని పిటిషన్‌లో పేర్కొంది.



### ప్రజల డబ్బు దుర్వినియోగం

**న**వ్యాసింగ్ వేసిన కేసుపై చీఫ్ జస్టిస్ గీతా మిట్టల్, జస్టిస్ సి.హరిశంకర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌తో ఆటలు ఆడుకోవడం సరికాదని అభిప్రాయపడింది. ప్రజలు డబ్బును వృథా చేయడం సరికాదని చెబుతూ, పార్కును కమ్యునిటీహాల్‌గా మార్చడంపై స్టే విధించింది. పార్కులను పార్కులుగానే ఉంచాలని, కమ్యూనిటీ సెంటర్లుగా మార్చకూడదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. 'కమ్యూనిటీ సెంటర్ నిర్మాణానికి పార్కు స్థలం తప్ప మరో స్థలం లేదా అని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను బెంచ్ ప్రశ్నించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని అదేశిస్తూ కేసును సెప్టెంబర్ 18కి వాయిదా వేసింది. పార్కు తొలగించడాన్ని కోర్టు నిలువరించడంతో కాలనీవాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కేసు వేసి పార్కును కాపాడిన నవ్యాసింగ్‌ను కాలనీవాసులతో పాటు, టీచర్లు, తోటివిద్యార్థులు శభాష్ అంటూ అభినందించారు.

## పదాలు కనుక్కోండి




APRIL
WORD SEARCH

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| a | d | x | a | l | i | p | c | w | a | i |
| y | i | g | b | e | e | d | u | j | n | s |
| k | a | a | i | o | l | a | v | t | h | s |
| u | m | e | o | h | o | f | d | u | o | e |
| f | b | z | i | i | u | f | h | l | i | m |
| a | n | c | k | j | a | o | i | i | i | y |
| h | d | b | n | g | r | d | o | p | u | i |
| a | e | e | e | l | b | i | i | o | j | v |
| m | a | g | f | o | o | l | u | d | p | a |
| e | a | s | t | e | r | v | i | k | e | x |
| p | s | a | l | m | e | o | i | o | u | a |
| b | v | t | o | u | u | n | c | t | o | t |
| c | u | n | d | e | r | g | r | a | d | s |
| p | a | s | s | o | v | e | r | u | u | e |
| e | s | h | o | w | e | r | s | r | y | i |
| d | a | t | a | b | f | e | d | u | r | n |
| v | b | l | o | o | m | q | f | s | a | i |
| e | s | h | p | f | g | z | v | w | x | a |

WORDS

showers
underground
daffodil
tulip
bloom
taurus
diamond
earth
easter
passover
fool

## బొమ్మ గీయండి




## చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ ముసుగులో లేను
లోతులో ఉన్నా కానీ బాతులో లేను
మందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

## దారి కనుక్కోండి




## నవ్వుల్ నవ్వుల్

**టీచర్ :** మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో చెప్పమంటే అలా ఆలోచిస్తున్నావేమిటి?

**బంటి :** తెలివైన వాడు ఆలోచించి మాట్లాడతారని చెప్పారు కదా టీచర్. అందుకే ఆలోచిస్తున్నాను.

**టీచర్ :** !!!!!!!!

## చుక్కలు కలపండి



### జవాబులు

**చెప్పగలరా? :** విలోమం **జంతర్‌మంతర్ :** 1. ప్రాకారం 2. ఆలయం 3. కర్పూరం **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. WOOL 2. YAER 3. CUTE

## 'పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి'

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఎస్సీ, ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు కిషన్‌నాయక్ అన్నారు. మహబూబాబాద్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీపీఎస్ వల్ల ఉద్యోగుల జీవితాలకు భద్రత లేకుండా పోతోందన్నారు. ప్రజా ప్రతినిధులకు పెన్షన్ ఇచ్చే ప్రభుత్వాలు ఉద్యోగులకు పెన్షన్ లేకుండా చేయడం సరికాదన్నారు. సమావేశంలో శ్రీరాములు, రామయ్య, దేవ్‌సింగ్, జయమూర్తి పాల్గొన్నారు.

## 'కేసీఆర్‌ది నియంత పాలన'

మహబూబాబాద్ రూరల్ : తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నియంత పాలన కొనసాగిస్తున్నాడని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా అధికార ప్రతి నిధి పాయం చిన్న చంద్రన్న అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఐకాస చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ శాంతియుతంగా నిర్వహిస్తున్న అమర వీరుల స్ఫూర్తి యాత్రను అడ్డుకోవడం అప్రజాస్వామికమన్నారు. ఐకాస చేపట్టిన అమర వీరుల స్ఫూర్తియాత్ర శనివారం కామారెడ్డి జిల్లాకు చేరుకుందని తెలిపారు. కాగా, జిల్లా సరిహద్దు బస్వాపురం వద్ద టీఆర్ఎస్ కార్యకర్తలు వారిపై దాడి చేయడం అమానుషమన్నారు. కార్యక్రమంలో ఎస్‌కే బాబన్న, పైండ్ల యాకయ్య, శ్రావణ్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

# SUPERHIT.. నేడే చూడండి




PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00

PVR CINEMAS INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00

PVR CINEMAS CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25

PVR CINEMAS FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40

INOX GVK 10.05,1.10,4.10,7.15,10.20

INOX - 9.50,12.50,4.20,7.20,10.20

BIG Cinemas AMEERPET - 10.30,4.30,7.40,10.30

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40

Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10

ASIAN SPR MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20

ASIAN CINEMAS ATTAPUR 10.25,1.20,1.40,4.15,7.15,10.15

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.30,4.20,7.20,10.20

ASIAN SINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40

Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15

MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,4.15,7.15,10.15

ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25

GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20

SVC కరీంనగర్ - 11.15,7.40,10.25

SJ CINEMAS 9.40,10.00,12.40,3.50,6.55,10.00

## సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50

సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15

గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00

షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30

కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30

స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00

సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00

లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

# పోలీసుల పరేడ్ ప్రాక్టీస్

**మహబూబాబాద్ క్రైం :** మహబూబాబాద్ జిల్లాగా ఆవిర్భవించిన తర్వాత మొట్టమొదటి సారిగా నిర్వహించబోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మూడు రోజుల ముందు నుంచే ఎన్టీఆర్ స్టేడియంలో పోలీసులు పరేడ్ ప్రాక్టీస్ చేస్తున్నారు. ఏఆర్ డీఎస్పీ రాంచందర్ ఆధ్వర్యంలో ఏఆర్ కానిస్టేబుళ్లు, హోంగార్డు, డోర్నకల్ ఎస్సై మురళీధర్‌రాజు నేతృత్వంలో సివిల్ పోలీసులతో పాటు మహబూబాబాద్‌లోని మూడు ప్రైవేట్ పాఠశాలకు చెందిన విద్యార్థులకు శనివారం శిక్షణించారు. ఇందులో భాగంగా ఏఆర్ పోలీసులకు పరేడ్‌లో శిక్షణ ఇచ్చారు. ఆగస్టు15న ఉదయం 8గంటలకు జరిగే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇన్‌చార్జీ మంత్రి అజ్మీరా చందూలాల్, కలెక్టర్ ప్రీతిమీనాకు గౌరవవందనం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఏఆర్ ఆర్ఐ నర్సయ్య, ఆర్ఎస్సై సతీష్‌లు పరేడ్‌లో ప్రాక్టీస్‌లో పాల్గొంటున్నారు.



మహబూబాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో పరేడ్ ప్రాక్టీస్ చేస్తున్న ఏఆర్, సివిల్ పోలీసులు

# కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

## కాంగ్రెస్ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలి

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్ రెడ్డి



మహబూబాబాద్ లెనిన్ నగర్‌లో కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి

**మహబూబాబాద్ టౌన్ :** రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం తథ్యమని పార్టీ జిల్లా అధ్యక్షుడు జిన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డి చెప్పారు.రాబోయే 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహబూబాబాద్ మునిసిపల్ 19వ వార్డు పరిధిలోని లెనిన్ నగర్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముఖ్యఅతిథి భరత్‌చందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే రాష్ట్ర అభివృద్ధి జరిగిందని టీఆర్ఎస్ మూడేళ్ల కాలంలో జరిగిందేమిలేదన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీని బలోపేతం చేయాలని చెప్పారు. అనంతరం 19వ వార్డు బూత్‌కమిటీ అధ్యక్షులుగా సుల్వాది దిలీప్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ భూక్య ఉమా జడ్పీటీసీ మూలగుండ్ల వెంకన్న, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భానోత్ ప్రసాద్, కిషన్‌నాయక్, రాజేశ్వర్ రావు, దల్‌సింగ్, ఖలీల్, వాహెద్, వంగ వెంకటరమణ, చలమల నారాయణ, రామకృష్ణ, ధనమ్మ, సంతోష, పాల్గొన్నారు.





# అనంతాద్రికి పోటెత్తిన భక్తజనం





అనంతాద్రి శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో భక్తులు

**మహబూబాబాద్‌ఎడ్యుకేషన్ :** మహబూబాబాద్ జిల్లా కేంద్రం శివారు ఐదు వందల ఏళ్ల చరిత్ర కలిగిన అనంతాద్రి స్వయంభు శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు శనివారం భక్తులు భారీగా తరలివచ్చారు. రెండవ శనివారం, ఆదివారం, సోమవారం శ్రీకృష్ణజన్మాష్టమి, మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతో వరుసగా నాలుగు రోజులు సెలవులు రావడంతో పట్టణాల నుంచి ప్రజలు పల్లెలకు కదిలారు. శ్రావణమాసం కావడంతో మరికొంత మంది ఆధ్యాత్మిక దేవాయాలకు వచ్చి పూజలు చేస్తున్నారు. ఆలయమంతా భక్తులతో కిటకిటలాడుతూ శ్రీవెంకటేశ్వర స్వామి నామస్మరణతో మారుమోగింది. స్థానిక అనంతాద్రి దేవాలయంలో ప్రధానార్చకులు చక్రధరచార్యులు, శ్రీనివాసచార్యులు, రఘునాథాచార్యుల వేదమంత్రోచ్ఛరణల నడుమ లక్ష్మీ గోదాసమేత శ్రీవెంకటేశ్వరస్వామి, ఆదిశేషుపూజ, అష్టోత్తర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణ మాసంలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టి దూప దీపనైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేపట్టారు.



# హెల్మెట్ ఉంటేనే పెట్రోలు

## బంకుల్లో రవాణాశాఖ ఫ్లెక్సీల ఏర్పాటు

**మహబూబాబాద్ క్రైం :** హెల్మెట్ ధరిస్తేనే పెట్రోల్ అంటూ బంకుల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసినట్లు డీటీవో భద్రునాయక్ తెలిపారు. శనివారం డీటీవో విలేఖరులతో మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు హెల్మెట్‌ను తప్పనిసరి చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే హెల్మెట్ ధరించిన వారికే పెట్రోల్ పోయాలనే నిబంధనను బంకుల యజమానులకు సూచించినట్లు తెలిపారు. వచ్చే మంగళవారం నుంచి ఈ ప్రక్రియ పూర్తిస్థాయిలో ద్విచక్రవాహనదారులు పాటించాలని సూచించారు. అప్పటిలోగా హెల్మెట్‌లు లేని వాహనదారులు కొనుగోలు చేయాలని సూచించారు. ఇందుకోసం ప్రచారం నిమిత్తం బంకుల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.




మహబూబాబాద్‌లోని ఓ పెట్రోల్ బంకులో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

### డీటీవో కార్యాలయానికి 5 ఎకరాలు, 2 కోట్లు

జిల్లా రవాణాశాఖ కార్యాలయానికి ఇటీవలనే రాష్ట్ర ప్రభుత్వం 5 ఎకరాల స్థలం కేటాయించినట్లు డీటీవో భద్రునాయక్ తెలిపారు. జిల్లా రవాణా కార్యాలయం భవన నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులను మంజూరి చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన భవన నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించిందని చెప్పారు.



డీటీవో భద్రునాయక్